RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 222 ఆదివారం, ఆగస్టు 23, 2026, పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

# హైదరాబాద్‌లో లండన్ యూనివర్సిటీ క్యాంపస్



**హైదరాబాద్, ఆగస్టు 22:** లండన్ యూనివర్సిటీ ప్రతినిధులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం భేటీ అయింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో లండన్ యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పందం కుదిరింది. వివిధ విద్యా విభాగాలను ఒకే అకడమిక్ ఫెడరేషన్‌గా అనుసంధానం చేసే ప్రతిపాదనపై చర్చ జరిగింది. వివిధ స్కూళ్లు, విభాగాల ద్వారా విస్తృత విద్యా కోర్సులు అందించనున్నారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు రామకృష్ణారావు, పాల్గొన్నారు.

హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా

## తీర్చిదిద్దే దిశగా అడుగులు

: సీఎం రేవంత్



**హైదరాబాద్, ఆగస్టు 22:** తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు.అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, చర్చించాయి.

నేను కూడా ఒక పాలిటెక్నిక్ విద్యార్థినే..

## మీ కష్టాలు నాకు బాగా తెలుసు

: హరీశ్ రావు



**హైదరాబాద్, ఆగస్టు 22:** పాలిటెక్నిక్ కళాశాలలను ఐటీఐలతో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రాజ్ గోపాల్ పేట్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు విద్యార్థులను చూసి ఆగి వారికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. నేను కూడా ఒక పాలిటెక్నిక్ విద్యార్థినే. ఆ చదువుల ప్రాముఖ్యత, విద్యార్థుల కష్టాలు నాకు బాగా తెలుసు. రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యాసంస్థలకు 7 దశాబ్దాల సుదీర్ఘమైన, ఘనమైన చరిత్ర ఉంది. ఎందరో నిరుపేద విద్యార్థులు ఈ చదువుల ద్వారానే దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారన్నారు.రాష్ట్రంలోని 59 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో చదు వుతున్న వారిలో 95 శాతం మంది నిరుపేద విద్యార్థులేనని.. నామమాత్రపు ఫీజులు కట్టి, నాణ్యమైన ఇంజనీరింగ్ స్థాయి విద్యను డిప్లొమాలోనే వాళ్లు నేర్చుకుంటున్నారు. పాలిటెక్నిక్‌ను ఐటీఐలో కలపడం వల్ల అది తన స్టేటస్ కోల్పోతుందన్నారు హరీశ్ రావు. ఇప్పుడున్న విధానం ప్రకారం పాలిటెక్నిక్ పూర్తవగానే ఉంది.

# తెలంగాణ అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తోంది..

## కేంద్రంపై మంత్రి పొన్నం ఫైర్..

**హైదరాబాద్, ఆగస్టు 22:** తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు అడ్డంకులు సృష్టిస్తుందో బీజేపీ రాష్ట్ర నాయకత్వం సమాధానం చెప్పాలని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్తే అనుమతి నిరాకరించడం కేంద్రం నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు.సిద్దిపేట: తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందంటూ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశీ పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్తే అనుమతి నిరాకరించడం కేంద్రం నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సందర్భంగా కేంద్రం తీరుపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. దీనిపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

'పల్లె పల్లెకు పొన్నం అన్న- పల్లె పల్లెలో ప్రజా పాలన'



కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో మంత్రి పొన్నం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెబుతున్న 'వికసిత్ భారత్-2047' లక్ష్యం నెరవేరాలంటే ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణకు న్యాయంగా రావాల్సిన ఆర్థిక సహకారం, నిధుల విషయంలో కేంద్రం సానుకూలంగా వ్యవహరించాలని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం రాష్ట్ర బీజేపీ నాయకులు ఎందుకు గళమెత్తడం లేదని మంత్రి ప్రశ్నించారు. కేంద్రం పక్క రాష్ట్రాలకు నిధులు ఇస్తున్నప్పుడు తెలంగాణకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని వారిని సూటిగా ప్రశ్నించారు.రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కేంద్రం కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం 'పల్లె పల్లెకు పొన్నం అన్న- పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మంత్రి పొన్నం వెల్లడించారు.

అక్రమ నిర్మాణాలపై

## ఎవరినీ ఉపేక్షించం



**హైదరాబాద్, ఆగస్టు 22 :** గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం ఈరోజు (శనివారం) కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన విషయం తెలియడంతో అక్కడకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేరుకుని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అంజ య్యనగర్‌లోని అక్రమ నిర్మాణాలన్నీ తొలగిస్తామని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలపై ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఘటనాస్థలి పక్కన భవనాల వారు ఖాళీ చేసి వెళ్లాలని రంగనాథ్ ఆదేశించారు.ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఇద్దరు మృతిచెందారని రంగనాథ్ తెలిపారు. బిల్డింగ్ యజమాని ఇంకా అందుబాటులోకి రాలేదని అన్నారు. ఈ బిల్డింగ్ నిర్మాణంపై సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్‌కి కొంతమంది ఫిర్యాదు చేశారని వెల్లడించారు. గతంలో హైడ్రాకు ఈ బిల్డింగ్ నిర్మాణంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. ఏడు అంతస్తులు, ఒక పెంట్ హౌస్ మొత్తం ఎనిమిది అంతస్తుల బిల్డింగ్‌ను వివరించారు.

# టార్గెట్ చేస్తున్నారు..

## ఆ వ్యాఖ్యల వెనుక ఉన్నవాళ్లను గుర్తించాలి.. కొండా సురేఖ మరో లేఖ..

**హైదరాబాద్, ఆగస్టు 22:** తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత పరిణామాలు కాకరేపుతున్నాయి. తనను, తన కుటుంబాన్ని టార్గెట్ చేసుకున్నారని ఆరోపిస్తూ మంత్రి కొండా సురేఖ.. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి శనివారం మరో లేఖ రాశారు. తనను టార్గెట్ చేసి, అవమానకర వ్యాఖ్యలు చేస్తున్న వారి వెనుక ఎవరు ఉన్నారనేది గుర్తించి చర్యలు తీసుకోవాలంటూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవికి కొండా సురేఖ లేఖ రాశారు. కమిటీ తనకు ఇచ్చిన నోటీసుకు ఇప్పటికే వివరణ ఇచ్చానన్న కొండా సురేఖ.. అయినా కూడా కొంతమంది కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు.. తన పట్ల అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారని కొండా సురేఖ పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు కాకరేపుతున్నాయి. చిన్నారెడ్డి, కొండా సురేఖ ఎపిసోడ్‌తో




విభేదాలుబహిర్గతమయ్యాయి. తాజాగా మంత్రి కొండా సురేఖ టీపీసీసీ క్రమశిక్షణా కమిటీకి శనివారం మరో లేఖ రాశారు. తనను, తన కుటుంబ సభ్యులను కొంతమంది టార్గెట్ చేసుకున్నారని కొండా సురేఖ ఆరోపించారు. టార్గెట్ చేసి తమపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన పట్ల అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తున్న నేతల వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించాలని టీపీసీసీ క్రమశిక్షణా కమిటీకి రాసిన లేఖలోకొండా సురేఖ విజ్ఞప్తిచేశారు. వెనుక ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

మరోవైపు క్రమశిక్షణా కమిటీ తనకు జారీ చేసిన నోటీసుకు ఇప్పటికే వివరణ ఇచ్చినట్లు కొండా సురేఖతెలిపారు. దీనిపై క్రమశిక్షణ కమిటీ విచారణ జరుగుతుండగానే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలు కొంతమంది తనపై బహిరంగ విమర్శలు చేస్తున్నారని సురేఖ అభ్యంతరం వ్యక్తం చేశారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించి తీర్పులు ఇవ్వడంతో పాటుగా, తనపై చర్యలు కోరడం వెనుక ఉద్దేశాలను గమనించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు.

# ఉత్తరాంధ్రకు మరో భారీవరం..

## అనకాపల్లి ఇండస్ట్రియల్ హబ్ పై సీఎం చంద్రబాబు కీలకప్రకటన!

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అనకాపల్లి అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. అనకాపల్లి దశ త్వరలోనే మారబోతుందని అన్నారు. అనకాపల్లి కేవలం బెల్లానికి మాత్రమే పరిమితం కాదని, రాబోయే రోజుల్లో దేశంలోనే అత్యుత్తమ ఇండస్ట్రియల్ హబ్‌గా ఆవిర్భవి స్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు అభిమా నించడమే తమకు అసలైన తృప్తినిస్తుందని పేర్కొన్నారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ పై అసత్య ప్రచారం చేస్తున్నారన్న సీఎంసమాజానికి మంచి చేసే ప్రతి పనిలోనూ సవాళ్లు, విమర్శలు ఎదురవుతాయని, అయినప్పటికీ అభివృద్ధి ప్రయాణం ఆగదని తేల్చి చెప్పారు. తమ ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తుంటే కొందరు వీటిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ వస్తే



నీటిఎద్దడి తలెత్తుతుందని కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. డేటా సెంటర్ ఇంకా ప్రారంభమే కాకముందు నీళ్లు ఇంకిపోయాయని చెప్పడం వారి అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.ఇలాంటి తప్పుడు సమాచారంతో ప్రజలను భయపెట్టే ప్రయత్నాలను ప్రజలంతా తిప్పి కొట్టాలని సూచించారు. ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా త్వరలోనే అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలకు గోదావరి జలాలను తరలిస్తామని హామీ ఇచ్చారు. సెప్టెంబర్ తొలి వారంలోనే ఈ పనులను పూర్తి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం ద్వారా గోదావరి జలాల తరలింపు వేగవంతంఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం ద్వారా గోదావరి జలాల తరలింపును వేగవంతం చేస్తామని చెప్పారు. దీనివల్ల ఉత్తరాంధ్ర ప్రాంతంలో నీటి సమస్య తీరి, పారిశ్రామిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. అమరావతికి అత్యాధునిక క్వాంటమ్ కంప్యూటింగ్ సాంకేతికత చేశారు.

## ఇరాన్ ఒప్పందానికి సిద్ధంగా ఉంది..

: ట్రంప్ కీలక వ్యాఖ్యలు..



**వాషింగ్టన్:** అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఒప్పందానికి రావాలని కోరుకుంటోందని ట్రంప్ తెలిపారు. అయితే, తాను సరైన ఒప్పందంగా పేర్కొంటున్న దానికి మాత్రం ఆ దేశం సిద్ధంగా లేదన్నారు. శుక్రవారం నాడు దక్షిణ కరోలినాలోని మిర్టిల్ బీచ్‌కు బయలుదేరే ముందు జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'ఇరాన్ వద్ద డబ్బు లేదు. వారికి నౌకాదళం, వైమానిక దళం లేదు. ఇరాన్ తన సైనికులు, పోలీసులకూ జీతాలు చెల్లించడం లేదు. అక్కడ 350 శాతం ద్రవ్యోల్బణం ఉంది. హోర్ముజ్ జలసంధి మొత్తం ప్రాంతంపై మాకు పూర్తి నియంత్రణ ఉంది. ఇరుదేశాల మధ్య ఒప్పందానికి ఇరాన్ ఆసక్తిగా ఉంది. అయితే వాషింగ్టన్ కోరిన షరతులను ఇంకా అంగీకరించ లేదు. నా అభిప్రాయంలో సరైన ఒప్పందం చేసుకోవడానికి వారు సిద్ధంగా లేరు. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూద్దాం' అని పేర్కొన్నారు.కాగా, ఇటీవలే ఇరాన్‌పై అత్యంత తీవ్రమైన ఆర్థిక చర్యలను ట్రంప్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఇరాన్ చమురు స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లు, ఆర్థిక బదిలీలు, ఎక్స్చేంజ్ హౌస్‌లు, షిప్ రిజిస్ట్రీలు, ఫ్రంట్ కంపెనీలతో సహా ఆ దేశ ఆర్థిక జీవనాధారాలను లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొన్నారు.

# పరిశ్రమలు తెస్తారా భూములు తిరిగి ఇస్తారా

- రైతుల భూములు లాక్కుని మోసం చేస్తే సహించేది లేదు..
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన బిఆర్ఎస్ నాయకులు



**వికారాబాద్, ఆగస్టు 23 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ఎన్కతల గ్రామంలో 1,100 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలని తలపెట్టిన 'మొబిలిటీ వ్యాలీ' ప్రాంతాన్ని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌తో కలిసి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోతున్న స్థానిక రైతులను కలిసి వారి సమస్యలు, ను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై వారు ఘాటుగా విరుచుకుపడ్డారు.?పారిశ్రామికవాడ పేరిట రైతుల నుంచి వేల ఎకరాల భూములను సేకరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని, అయితే ఆ భూములకు తగిన పరిహారం ఇవ్వడంలోనూ, పరిహారంతో పాటు రైతుల కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించడంలోనూ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ ఆరోపించారు. కేసీఆర్ గారి నాయకత్వంలోని గత ప్రభుత్వ హయాంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా రైతుల ప్రయోజనాలను ప్రాధాన్యంగా తీసుకుని, సరైన పరిహారంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా స్పష్టమైన ప్రణాళికలు రూపొందించామని గుర్తుచేశారు.

**పరిశ్రమలు తేకపోతే భూములు తిరిగి ఇచ్చేయాలి..**

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. "మొబిలిటీ వ్యాలీ పేరు చెప్పి రైతుల పొలాలను స్వాధీనం చేసుకోవడం మాత్రమే సరిపోదు. అక్కడ త్వరితగతిన పరిశ్రమలను తీసుకువచ్చి, భూమి కోల్పోయిన స్థానిక రైతులకు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన పూర్తి బాధ్యత ఈ కాంగ్రెస్, పై ఉంది. కంపెనీలను తీసుకురావడంలోనూ, పరిశ్రమలను ఏర్పాటు చేయడంలోనూ ప్రభుత్వం అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదు. పారిశ్రామిక అభివృద్ధి పేరుతో భూములను ఖాళీగా ఉంచడం లేదా వేరే అవసరాలకు మళ్లించడం చూస్తూ ఊరుకోం. ప్రభుత్వం వెంటనే పరిశ్రమలను నెలకొల్పి స్థానికులకు ఉపాధి చూపించాలి, లేనిఎడల క్షంలో రైతుల నుంచి తీసుకున్న భూములను నిరభ్యంతరంగా వారి కే తిరిగి అప్పగించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు.

**రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం**

పారిశ్రామిక ప్రాంతాల ఏర్పాటులో జాప్యం జరిగితే భూములు కోల్పోయిన రైతులు ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తింటారని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కంటితుడుపు చర్యలు స్వస్తి చెప్పి, రైతులకు న్యాయం జరిగేలా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను కాపాడటంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సర్పంచ్ శ్రీకాంత్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్, రంగారెడ్డి జిల్లా మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డితో పాటు పలువురు స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో ఘనంగా
## ఫనా మోటార్స్ ప్రారంభోత్సవం



- నూతన షాప్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి
- నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసిన మహేష్ రెడ్డి

**షాద్‌నగర్, ఆగస్టు 23 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** నూతనంగా ఏర్పాటు చేసుకున్న 'ఫనా మోటార్స్' కార్ సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్‌పూర్ గ్రామానికి చెందిన యువకుడు ఫరూక్, ఫెరోజ్, లు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా కార్ సర్వీసింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నిర్వాహకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు శుక్రవారం ఈ కార్యక్రమానికి విచ్చేసిన పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువత వ్యాపార రంగాలు ఎంచుకుని సొంతంగా ఎదుగుతుండటం అభినందనీయమని కొనియాడారు. ఫరూక్, ఫెరోజ్ తమ వ్యాపారంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సారా శ్రీనివాస్, నాయకులు కిన్నెరి రాములు, చిలుముల శేఖర్, పిటి కాజా, నిర్వాహకుల కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# జీవో 97ను రద్దు చేయాలి
## కోస్గిలో సాంకేతిక విద్యార్థుల ధర్నా



- విద్యార్థులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదు..
- ఎస్ఎఫ్ఐ, బిఆర్ఎస్వి తీవ్ర హెచ్చరిక

**కోస్గి, ఆగస్టు 23 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** సాంకేతిక విద్యా రంగానికి తీవ్ర నష్టం చేకూర్చే జీవో 97ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కోస్గి ప్రభుత్వ సాంకేతిక కళాశాల విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ, బిఆర్ఎస్వి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. కళాశాల ప్రధాన ద్వారం వద్ద విద్యార్థులు పెద్ద ఎత్తున చేరుకుని ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్. అనిల్, ఎస్ఎఫ్ఐ మరియు బిఆర్ఎస్వి నాయకులు మాట్లాడుతూ... సాంకేతిక నైపుణ్యాలను అందిస్తూ నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉపాధి, ఉన్నత విద్యకు మార్గం చూపుతున్న సాంకేతిక విద్యను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అయితే, విద్యార్థుల భవిష్యత్తును అయోమయంలోకి నెట్టేలా ప్రభుత్వం జీవో 97ను తీసుకురావడం ఎంత మాత్రం సరికాదని తీవ్ర స్థాయిలో ఆక్షేపించారు. ప్రభుత్వ సాంకేతిక కళాశాలల్లో ఇప్పటికే తీవ్రమైన అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లేమి, ఆధునిక ప్రయోగశాలలు, నిపుణుల శిక్షణాలయాల సౌకర్యాలు సరిగా లేక విద్యార్థులు నిత్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక సమస్యలను పరిష్కరించడం పక్కన పెట్టి, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలతో ఎలాంటి ముందస్తు చర్చలు జరపకుండా ఏకపక్షంగా ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో తీసుకువచ్చే ఏ మార్పైనా పారదర్శకంగా ఉండాలని, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జీవో 97ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, కళాశాలల్లో అవసరమైన అధ్యాపకుల నియామకాలు చేపట్టి, మౌలిక వసతులను మెరుగుపరిచి విద్యా వ్యవస్థను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించకపోతే కోస్గి ప్రాంతం నుంచే ఈ ఉద్యమాన్ని రాష్ట్రస్థాయికి విస్తరిస్తామని, అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని ఐక్యంగా పోరాటాలు సాగిస్తామని హెచ్చరించారు. జీవో 97 రద్దు అయ్యేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, బిఆర్ఎస్వి విద్యార్థి సంఘాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు కోస్గి ప్రభుత్వ సాంకేతిక కళాశాల విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అధ్వానంగా రహదారులు
# నిత్యం రోడ్డు ప్రమాదాలు

- పరిగి నియోజకవర్గంలో నరకప్రాయంగా ప్రయాణం
- రోడ్లు వేయడం మాని.. అబద్ధాల ప్రచారాలా..
- ప్రచారాలు ఆపి.. రోడ్డు పనులు పూర్తి చేయండి..
- కాంగ్రెస్ నిర్లక్ష్యం తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత బుద్ధుల శ్రావణ్ రెడ్డి



**పరిగి, ఆగస్టు 23 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామీణ, ప్రధాన రహదారులు అత్యంత దయనీయంగా మారి ప్రయాణికులకు తీవ్ర నరకాన్ని చూపిస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు ప్రచారాలు మానుకొని వెంటనే రోడ్ల మరమ్మతులు చేపట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బుద్ధుల శ్రావణ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ.. పరిగి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధిపై పాలకులు చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలోని పరిస్థితులకు అసలు పొంతన లేదని మండిపడ్డారు. గత రెండేళ్లుగా కంకల్, అంగడి చిట్టెంపల్లి డబల్ రోడ్డు పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. లాల్ పహాడ్ నుంచి అంగడి చిట్టెంపల్లి వరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే డబుల్ రోడ్డు మంజూరు చేసి, అవసరమైన నిధులు కూడా కేటాయించారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగానే ఈ పనుల్లో జాప్యం జరుగుతోందని, లాల్ పహాడ్ నుండి కంకల్, బీర్ ఫ్యాక్టరీ వరకు కంకర వేసి వదిలేయడంతో రోడ్డంతా దుమ్ము, ధూళితో నిండిపోయి ప్రజలు అనారోగ్యాలకు గురి కావడమే కాకుండా ఆ చుట్టుపక్కల పంటలకు సైతం హాని జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే సొంత మండలం దోమ మండలంలో ఏ గ్రామానికి వెళ్లినా గుంతల రోడ్లే దర్శనమిస్తున్నాయని, పాలేపల్లి, ఐనాపూర్, మల్లెపల్లి, దిర్సంపల్లి, రంగారెడ్డి పల్లి, దోర్నాలపల్లి, దొంగ ఎనికేపల్లి ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని శ్రావణ్ రెడ్డి విమర్శించారు. రంగారెడ్డి పల్లి వరకు రోడ్డు మంజూరు చేయించి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కొంత దూరం తవ్వి వదిలేయడం తప్ప పురోగతి ఏమాత్రం లేదని ఎద్దేవా చేశారు.

**కలగానే మిగిలిన లక్నాపూర్ ప్రాజెక్ట్ డబల్ రోడ్డు నిర్మాణం**

పరిగి పట్టణ పరిధిలోనే కాకుండా ప్రధాన రహదారుల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని శ్రావణ్ రెడ్డి ధ్వజమెత్తారు. పరిగి–బీజాపూర్ హైవే నుండి లక్నాపూర్ ప్రాజెక్ట్ వరకు డబుల్ రోడ్డు నిర్మిస్తామని గొప్పగా ప్రారంభించి నాశరికమైన కలువాటులు నిర్మించారు. కానీ ఇప్పటివరకు ఆ రోడ్డు పనులు ప్రారంభానికి నోచుకోక కేవలం కాగితాలకే పరిమితమై కలగానే మిగిలిపోయిందన్నారు. అలాగే పరిగి మున్సిపాలిటీ పరిధిలోని మల్లెమోని గూడ రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసి, ప్రారంభించినట్లే ప్రారంభించి ఆ తర్వాత పూర్తిగా మరచిపోయారని మండిపడ్డారు. పట్టణంలోని పలు వార్డుల్లో రహదారులు గుంతలమయంగా మారి, కనీసం నడవలేని పరిస్థితి నెలకొందని, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు తీవ్ర అలసత్వం వహిస్తున్నారని ఆరోపించారు.

**అధ్వానంగా చౌడపూర్ - జాకారం బీటీ రోడ్డు**

చౌడాపూర్ మండల కేంద్రం నుండి వీరాపూర్ గ్రామం వరకు ఉన్న రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరిందని శ్రావణ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటేనే ప్రజలు, వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారన్నారు. అదేవిధంగా చౌడాపూర్ నుండి జాకారం గేట్ వరకు ఉన్న రహదారి పరిస్థితి మరీ దారుణంగా మారిందని, ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గోతులే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. నిత్యం వందలాది మంది ప్రయాణించే ఈ ప్రధాన రహదారులు గోతులమయంగా మారి ప్రమాదాలకు నిలయాలుగా మారినా స్థానిక ఎమ్మెల్యేకు పట్టకపోవడం విచారకరమన్నారు. అదేవిధంగా గుబిడి తండా, ఈర్ల వాగు తండా నుండి జాకారం గేట్ వరకు ఈ రోడ్డు పరిస్థితి కూడా అంతే అంటూ గిరిజన నాయకులు మండిపడుతు న్నారు.

**దోమ మండలంలో మరి దారుణంగా రోడ్ల పరిస్థితి**

దోమ మండలంలోని ఏ గ్రామానికి వెళ్లి చూసినా గుంతల రోడ్లే దర్శనమిస్తున్నాయని శ్రావణ్ రెడ్డి ఎద్దేవా చేశారు. ముఖ్యంగా దోమ మండల కేంద్రం నుండి పాలేపల్లి, ఐనాపూర్ మీదుగా మల్లెపల్లి వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసమైందన్నారు. అలాగే పాలేపల్లి నుండి దిర్సంపల్లి, రంగారెడ్డి పల్లి, దోర్నాలపల్లి నుండి దొంగ ఎనికేపల్లి, మైలారం గేటు వరకు ఉన్న రహదారుల పరిస్థితి మరీ దారుణంగా తయారైందన్నారు. దిర్సంపల్లి నుండి రంగారెడ్డి పల్లి వరకు రోడ్డు మంజూరు చేయించామని, పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కొద్ది దూరం తవ్వి పనులు వదిలేశారే తప్ప ఎలాంటి పురోగతి లేదని స్పష్టం చేశారు.

**డబల్ రోడ్డు ముచ్చట ఉత్తదేనా..**

కుల్కచర్ల మండలంలోనూ సరిగ్గా ఇదే తరహా దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ కటింగ్ నుండి గూడూరు గేటు వరకు డబుల్ రోడ్డు నిర్మిస్తామని హామీలు గుప్పించినప్పటికీ, ఇప్పటివరకు ఆ రోడ్డు నిర్మాణం నోచుకోలేదని విమర్శించారు. అంతేకాకుండా, ముజాహిద్ పూర్ కటింగ్ నుండి గండిచేరువు వరకు నూతన రోడ్డు నిర్మిస్తామని ప్రకటించిన పాలకులు ఆ తర్వాత దానిని పూర్తిగా విస్మరించారని, దీంతో ఆ రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరి వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ఇక ఘనపూర్ గేట్ నుండి చెల్లాపూర్ వరకు ఉన్న రోడ్డు పరిస్థితి కూడా తీవ్ర అధ్వానంగా తయారైందని, ఈ మార్గంలో ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని శ్రావణ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

**నియోజకవర్గ వ్యాప్తంగా ఇదే పరిస్థితి..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతనంగా ఒక్క రోడ్డును కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో జరుగుతున్న పనులకే కొత్త రంగులు పులుముకుంటూ, తమ ఘనతగా గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర వికాసం, నాణ్యమైన రహదారుల నిర్మాణం కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలంతా బలంగా నమ్ముతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో నిలిచిపోయిన రహదారుల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని, పల్లెల ప్రగతితో పాటు రహదారుల సమగ్ర అభివృద్ధి ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలు స్పష్టం చేశారు.

# జీవో 97ను రద్దు చేయాలి



**రామంతాపూర్ :** జీవో 97ను రద్దు చేయాలని రామంతాపూర్‌లోని పాలిటెక్నిక్ కళాశాల ఎదుట విద్యార్థులు శనివారం ఆందోళన నిర్వహించారు. సిల్ వర్సిటీలో పాలిటెక్నిక్ కాలేజీల విలీనానికి ప్రభుత్వం తెచ్చిన శక్తి సీమ్‌తో మూడేండ్లు వృథా అవుతుందని, వెంటనే జీవో 97ను రద్దు చేయాలని విద్యా ర్థులు, ఏబీవీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నూతన రోడ్డు నిర్మాణంతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట

- ప్రమాదకర మలుపులతో తరచూ ప్రమాదాలే
- ప్లై వుడ్ కంపెనీ మీదుగా షార్ట్‌కట్ రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలి..
- లొంక హనుమాన్ దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మించాలి..
- జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు



**పరిగి, ఆగస్టు 23 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరిన సర్పంచ్ బోయిని రాములు, వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పరిగి మండలం మాదారం గ్రామం మంచన్ పల్లి బీటీ రోడ్డు నుండి ప్లైవుడ్ కంపెనీ మీదుగా రెండు కిలోమీటర్ల మేర బీజాపూర్ హైవే వరకు నూతన బీటీ రోడ్డును నిర్మించాలని వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, మాదారం గ్రామ సర్పంచ్ బోయిని రాములు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు కీలక డిమాండ్లను లేవనెత్తారు. మాదారం గ్రామం నుండి రంగాపూర్ మీదుగా పరిగి వెళ్లాలంటే ప్రస్తుతం ఉన్న రోడ్డుపై అత్యంత ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. దీనివల్ల నిత్యం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ, తరచూ రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎంతోమంది ప్రాణాలు ముప్పులో పడుతున్నారని సర్పంచుల సంఘం అధ్యక్షులు బోయిని రాములు తెలిపారు. ఈ ప్రమాదాలను అరికట్టడానికి ప్రత్యామ్నాయ మార్గమే సరైన పరిష్కారమని ఆయన పేర్కొన్నారు.

**ప్లై వుడ్ కంపెనీ మీదుగా షార్ట్‌కట్ రోడ్డు**

మాదారం గ్రామం నుండి రంగాపూర్ మీదుగా పరిగి వెళ్లాలంటే రోడ్డుపై మలుపులు ఎక్కువ ఉండడంతో ప్రజలు తరచూ రోడ్డు ప్రమాదాల గురవుతున్నారు. పెట్టుకొని అధికారుల స్పందించి మాదారం గ్రామం వెనుక భాగం మంచన్ పల్లి, బీటి రోడ్డు నుండి బ్రహ్మంగారి ఆలయం పక్క నుండి ప్లైవుడ్ కంపెనీ వెనుకుల నుండి బీజాపూర్ హైవే రోడ్డు వరకు కొత్తగా బీటీ రోడ్డు నిర్మిస్తే ప్రమాదాలు పూర్తిగా నివారించబడతాయి. ఈ నూతన మార్గం అందుబాటులోకి వస్తే.. పరిగి వెళ్లే వాహనదారులకు ప్రయాణ సమయం చాలా వరకు తగ్గుతుందని పాలకులను సంబంధిత అధికారులను కోరిన సర్పంచ్ బోయిని రాములు,

**లొంక హనుమాన్ దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మించాలి..**

అదేవిధంగా ప్రయాణికులకు మరింత లబ్ధి చేకూర్చేలా మరో లింక్ రోడ్డు నిర్మాణాన్ని కూడా తప్పనిసరి నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్లైవుడ్ కంపెనీ నుండి కడ్లాపూర్ లొంక హనుమాన్ దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మించాలని కోరారు. ఈ రోడ్డు పూర్తయితే హైదరాబాద్ నగర వాసులకు వికారాబాద్, శంకర్ పల్లి, ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు, ప్రయాణికు లకు ఎంతో సులువైన షార్ట్‌కట్ మార్గం ఈ మార్గంలో బీటీ రోడ్డు నిర్మిస్తే.. తద్వారా సమయం ఆదా అవుతుందని ఆయన వివరించారు. అధికారులు ప్రభుత్వం స్పందించి ఈ రహదారుల నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేసి, పనులను ప్రారంభించాలని బోయిని రాములు విజ్ఞప్తి చేశారు.

# ఉప రాష్ట్రపతి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు



**ముసునూరు:** ముసునూరులో ఈనెల 24న ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ పర్యటించనున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థ సారథి ఆదేశించారు. ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్, కలెక్టర్ కె.వెట్రి సెల్వి, ఎస్పీ కె.ప్రతాప్‌శివకిశోర్, జేసీ అభిషేక్ గౌడ, కేంద్ర, రాష్ట్ర భద్రతా అధికారులతో కలిసి ఏర్పాట్లను శనివారం మంత్రి పరిశీలించారు. హెలిప్యాడ్, బహిరంగ సభాస్థలం, పార్కింగ్ ప్రదేశం, వాహనాలు, కాన్వాయ్ రూట్లు తదితర ప్రాంతాలను పరిశీలించారు. ముసునూరులోని గౌర్మెటు పాప్ కార్నికా సంస్థ ఆధ్వర్యంలో నూతన సీడ్ ఆవిష్కరణలో పాలొంటారన్నారు. ఆయనతోపాటు సీఎం చంద్రబాబు, గవర్నర్ ఎస్. అబ్దుల్‌నజీర్ పాల్గొనే అవకాశం ఉందన్నారు. పర్యటన పనులు, రోడ్డు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటన సజావుగా జరి గేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

సబ్ కలెక్టర్ వినూత్న, ఆర్ అండ్‌బీ ఎస్‌ఈ విజయరత్నం, పంచాయ ితీరాజ్ శాఖ ఎస్‌ఈ రమేష్, డీపీవో మల్లికా ర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# హోటళ్లలో తనిఖీలు



**విశాఖపట్నం :** హోటళ్లలో పరిశుభ్రత, ఆహార నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ హెచ్చరించారు. నిల్వ ఆహారాన్ని వడ్డిస్తున్నారని, కిచెన్‌లో పారిశుధ్య నిర్వహణ ఘోరంగా ఉంటుందని ఫిర్యాదులు వస్తుండడంతో హోటళ్లపై దృష్టిసారించామన్నారు. ఈట్ రైట్ ప్రచారంలో భాగంగా ఇప్పటికే జోన్‌కు రెండు చొప్పున ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సిబ్బందిని హోటళ్లలో తనిఖీలు చేయాలని ఆదేశించామన్నారు. గత వారం రోజుల్లో పది జోన్ల పరిధిలో 20 బృందాలు 98 హోటళ్లలో తనిఖీ నిర్వహించాయని, 35 హోటళ్లలో ఆహార నాణ్యత సరిగా లేదని గుర్తించి రూ.77,500 జరిమానా విధించడం జరిగిందన్నారు. అందులో 18 హోటళ్లకు నోటీసులు జారీచేశామన్నారు. అదేవిధంగా సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తున్నందుకు 33 హోటళ్లకు నోటీసులు జారీచేశామన్నారు. వ్యాపారులు లాభాపేక్షతో ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించేలా నాశిరకం ముడిపదార్థాలు, హానికరమైన రంగులు వినియోగించడం, నిల్వ ఆహారాన్ని అప్పటికప్పుడు వేడి చేసి వడ్డించడం సరికాదన్నారు. ప్రజలకు సురక్షితమైన ఆహారం అందేలా చేయడంతోపాటు వ్యాపారులకు ప్రజారోగ్యం పట్ల బాధ్యత పెంచడమే తమ లక్ష్యమన్నారు. ఇకపై కూడా హోటళ్లలో తనిఖీలు కొనసాగిస్తామని, 'సురక్షిత ఆహారం-ఆరోగ్య వంతమైన ప్రజలు-పరిశుభ్రమైన ప్లాస్టిక్ రహిత విశాఖ' లక్ష్య సాధనకు అందరూ కలిసి రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

# ప్రజల ఆశీర్వాదమే నా బలం మంత్రి నిమ్మల




**పాలకొల్లు అర్బన్:** 'పాలకొల్లు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమే నాబలం. నియోజకవర్గ అభివృద్ధే నా అజెండా. ప్రజల రుణం తీర్చుకుంటా.... ఎవరితోనూ చెప్పించుకునే స్థాయిలో లేను' అని మంత్రి నిమ్మల రామా నాయుడు అన్నారు. పట్టణంలో శనివారం రూ.7.35 కోట్లతో పలు అభివద్ధి పనులకు మంత్రి నిమ్మల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ రెండేళ్లలో నియోజకవర్గ అభివృద్ధికి రూ.1100 కోట్లు తీసుకువచ్చానని, కొన్ని పనులు ఇప్పటికే పూర్తి కాగా మరికొన్ని పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి గురించి మాట్లాడే అర్హత గొడ్డలి పార్టీ నాయకులకు లేదని, తమ ఐదేళ్ల పాలనలో పట్టిం చుకోలేదని, చేస్తున్న అభివృద్ధిపై విమర్శలు చేయడం మానాలని సూచించారు. తప్పు జరిగితే తాను సహించేది లేదని, తప్పు చేశామని చెప్పించుకునే స్థితిలో లేమని, ప్రజల రుణం తీర్చుకునే విధంగా పనిచేస్తానని, రాత్రి పగలు అనకుండా ప్రజల కోసం కష్టపడి పనిచేస్తున్నానని, మంత్రి అయిన ఆదివారం కూడా సెలవు అనేది తీసుకోకుండా పనిచేస్తున్నానని తెలిపారు. ఈకార్యక్ర మంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యత్రా మాధురి, మున్సిపల్ కమిషనర్ డి.కిరణ్ కుమార్, పబ్లిక్ హెల్త్ డీఈ విజయ్, తోట నారాయణ రావు, ఇరిగేషన్ డిఈ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పద్మవ్యూహం



**చోడవరం:** నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. రహదారులకు ఇరువైపులా ఆక్రమణలు పెరిగిపోవడంతో తరచూ ట్రాఫిక్ స్తంభిస్తోంది. ముఖ్యంగా కొత్తూరు జంక్షన్ నుంచి దేవరాపల్లి వె ళ్లే రహదారితో పాటు మెయిన్ రోడ్డు నుంచి లక్ష్మీపురం వెళ్లే రహదారిలో నిత్యం వాహనాల రద్దీతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రెండు మార్గాల్లో దుకాణదారులు రోడ్డును ఆక్రమించడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. కొత్తూరు జంక్షన్ దేవరాపల్లి రోడ్డులో కొత్తగా వెలసిన దుకాణాలతో పరిస్థితి మరింత జటిలంగా మారిపోయింది. అసలే ఇరుకు రోడ్డు, ఆపై ఆక్రమణలతో ఈ రోడ్లు రద్దీగా మారాయి. ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నా ఇటు పంచాయతీ కానీ, అటు పోలీసు అధికారులు కానీ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ మార్గాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సీఐఎస్‌ఎఫ్ వెనక్కి



**విశాఖపట్నం:** విశాఖపట్నం స్టీల్ ప్లాంటు నుంచి తమ బలగాలను ఉపసంహరించుకుంటున్నామని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్‌ఎఫ్-కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం) తాజాగా నోటీసు జారీ చేసింది. దీనికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆమోద ముద్ర వేసిందని, మూడు నెలల గడువుతో ఇస్తున్న నోటీసుగా ఈ లేఖను భావించాలని పేర్కొంది. ఈ ఏడాది నవంబరు 17న స్టీల్ ప్లాంటు నుంచి సీఐఎస్‌ఎఫ్ దళాలు పూర్తిగా వెనక్కి వెళ్లిపోతాయని, తగిన ఏర్పాట్లు చేసుకోవాలని పరోక్షంగా సూచించింది. అదే జరిగితే ప్లాంటుకు భద్రత ఎలా అనే దానిపై చర్చ జరుగుతోంది. దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నింటిలోను భద్రతా పరమైన వ్యవహారాలను సీఐఎస్‌ఎఫ్ చూసుకుంటుంది. పార్లమెంటు భవనం, విమానాశ్రయాలు, కరెన్సీ ముద్రించే మింట్లు అన్నింటికీ రక్షణ కల్పిస్తుంది. స్టీల్ ప్లాంటు కూడా కేంద్ర ప్రభుత్వానికి చెందిన సంస్థే కావడంతో 1983లోనే ఇక్కడ ఒక యూనిట్ ఏర్పాటు చేశారు. ప్లాంటు ఆస్తులు, యంత్ర పరికరాలు, ఉత్పత్తికి సంబంధించిన మెటీరియల్‌కు రక్షణ కల్పిస్తున్నారు. అనుమతి లేకుండా ఎవరినీ అనుమతించరు. స్టీల్ ప్లాంటులో రక్షణ విభాగానికి సంబంధించి 1,003 మంది, అగ్నిమాపక విభాగానికి సంబంధించి 298 మంది ఉండేవారు. ఇటీవల కాలంలో ఖర్చులు తగ్గించుకోవాలని భావించిన యాజమాన్యం ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకుంటూ వస్తున్న సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది కూడా అంతమంది అవసరం లేదని, కొంత తగ్గించాలని చెన్నై కార్యాలయాన్ని కోరింది. ఆ మేరకు 438 మందిని 2025 ఫిబ్రవరిలో హైదరాబాద్, చెన్నై తదితర ప్రాంతాలకు బదిలీ చేశారు.

# విద్యార్థులతో మమేకం



**మధురవాడ:** చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేశ్ పాల్గొన్న కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించారు. పాఠశాలలో 'దివీస్ లాబొరేటరీస్' రూ.6.48 కోట్లతో అభివృద్ధి చేసిన క్రీడా మైదానం, క్రీడా కోర్టులను, ఆర్వో ప్లాంటును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడేందుకు వేదిక ఏర్పాటుచేశారు. అయితే సభకు బదులు విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటు చేస్తే మంచి సందేశం వెళుతుందని లోకేశ్ బృందం భావించింది. ఇందుకు 20 మంది విద్యార్థుల పేర్లను విద్యా శాఖ పంపగా వారిలో నలుగురిని ఎంపిక చేశారు. వేదికపై మంత్రి లోకేశ్, స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, దివీస్ లాబొరేటరీస్ డైరెక్టర్ నీలిమ దివి, నలుగురు విద్యార్థులకు మొత్తం ఏడు కుర్చీలు వేశారు. మధ్యలో ముగ్గురు అతిథులు ఆశీసులు కాగా ఇరువైపులా చెరో ఇద్దరు విద్యార్థులు కూర్చున్నారు. ప్రారంభ కార్యక్రమాలు పూర్తయిన తరువాత మంత్రి వెంట ఎమ్మెల్యేలు, అధికారులు వేదికపైకి వచ్చే ప్రయత్నం చేసినప్పుడు కేవలం ముగ్గురు అతిథులు, నలుగురు విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉందని చెప్పడంతో వారంతా దిగి కింద కూర్చున్నారు. పాఠశాల హెచ్‌ఎం వెంకటరావు స్వాగతం పలికిన తరువాత ప్రశ్నల కార్యక్రమం ప్రారంభమైంది. విద్యార్థులు ప్రశ్నలు వేసేందుకు వీలుగా వేదికపై కుర్చీలను అర్ధచంద్రాకారంగా ఉండేలా మంత్రి స్వయంగా మార్పు చేయించారు. ప్రశ్నలు వేసేటప్పుడు అన్నా...అని సంబోధించాలని సూచించారు. విద్యార్థుల ప్రశ్నలకు అతిథులు స్ఫూర్తినిచ్చేలా సమాధానాలు ఇస్తూ వారిని ప్రోత్సహించారు. ఎక్కడా రాజకీయ విమర్శలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. సుదీర్ఘ ప్రసంగాలకు భిన్నంగా నిర్వహించిన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. దివీస్ కార్యక్రమాలకు సంబంధించి తొలుత ప్రారంభోత్సవ శిలాఫలకం ఆవిష్కరించారు.

ఆవరణలో మూడుచోట్ల ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లను లోకేశ్, ఎమ్మెల్యే గంటా, నీలిమ దివి ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటారు.

# ఖరీఫ్ ఆశలు ఆవిరి

**నర్సీపట్నం:** తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది ఖరీఫ్ వరి పంటపై అన్నదాతలు ఆశలు వదులుకున్నారు. ఆగస్టు రెండో వారంలో వరి నాట్లు పడి పచ్చగా కళకళలాడాల్సిన పొలాలు జీవం కోల్పోయి బీడువారి ఉన్నాయి. వర్షాలు లేక చాలా చోట్ల నారుమడులు ఎండిపోయాయి. కొన్ని చోట్ల ఇటీవల కురిసిన చిన్నపాటి చినుకులకు నారు పచ్చగా కనిపిస్తున్నా ఆకు దశలో ఉండిపోయింది. ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావంతో నర్సీపట్నం సబ్ డివిజన్‌లోని మాడుగుల, రావికమతం, రోలుగుంట, గొలుగొండ, నర్సీపట్నం మండలాల్లో నామమాత్రంగా వరి నాట్లు పడ్డాయి. దీంతో నర్సీపట్నం సబ్ విడిజన్‌లో వరి సాధారణ విస్తీర్ణం 9,403 హెక్టార్లు కాగా, ఇప్పటికి 1,880 హెక్టార్లలో మాత్రమే నాట్లు పడ్డాయి. రావణాపల్లి రిజర్వాయర్‌లో నీరు లేకపోవడంతో నర్సీపట్నం, గొలుగొండ మండలాల్లో దారుణ పరిస్థితిలు నెలకొన్నాయి. రావణాపల్లి నీటి నిల్వ సామర్థ్యం 132 ఎంసీఎఫ్‌టీలకు గాను, ప్రస్తుతం 48 ఎంసీఎఫ్‌టీలు మాత్రమే ఉంది. ఇటీవల నీరు వదిలినా ప్రయోజనం కాన రావడం లేదు. గబ్బాడ, నీలంపేట మదుం వరకు నీరు పారుతుంది. మిగిలిన ప్రాంతాలలో ఆయకట్టుకి నీరు చేరే అవకాశం లేదు.

# దమ్ముంటే డీఎస్సీపై చర్చకు రా టైమ్ డేట్ నీ ఇష్టం

## వైఎస్ జగన్‌కు నారా లోకేశ్ సవాల్

డీఎస్సీ నియామకాలపై చర్చకు రావాలంటూ వైసీపీ అధినేత జగన్‌కు తాను ఐదోసారి సవాల్ విసురుతున్నానని, దమ్ముంటే చర్చకు రావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరారు. 'టైమ్, డేట్ నువ్వే ఫిక్స్ చెయ్. డీఎస్సీపై చర్చకు నేను సిద్ధం. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చోవడం కాదు, బయటకు రా!' అని లోకేశ్ తీవ్ర స్వరంతో జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. శనివారం విజయనగరం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీకి మధ్య తేడా కూడా తెలియని వ్యక్తి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఎలా పనిచేశారని ఆయన ఎద్దేవా చేశారు.

ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయని జగన్.. ఇప్పుడు తాము పారద ర్శకంగా భర్తీ చేసిన 16 వేల ఉద్యోగాలపై దుష్ప్రచారం చేస్తున్నారని లోకేశ్ విమర్శించారు. మానుకోవాలని హితవు పలికారు. జగన్ చెప్పే అబద్ధాలను కార్యకర్తలు బలంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

# టీటీడీకి రూ.10 లక్షలు విరాళం




**తిరుమల :** హైదరాబాద్‌కు చెందిన బండి సత్య నారాయణ అనే భక్తుడు శనివారం టీటీడ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం గా అందించారు. ఈ మేరకు దాత టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం చెక్కును అందజేశారు. తిరుమలలో ఆగస్టు 28శ్రీ శ్రావణ పౌర్ణమిరోజున గరుడ సేవను టీటీడీ ఘనంగా నిర్వహించ నుంది. ఈ సందర్భంగా శ్రీ మలయప్పస్వామివారు తన ఇష్టవాహనమైన గరుడవాహనంపై రాత్రి 7 నుండి 9 గంటల నడుమ భక్తులను అనుగ్రహించనున్నారని టీటీడీ అధికారులు వివరించారు. ఈసారి తిరుమలలో రెండు సార్లు బ్రహ్మోత్సవాలు జరగనున్నందును భక్తులకు అనుగుణంగా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోందని వెల్లడించారు.

# దళిత బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం
## డాక్టర్‌తో సహా ఇద్దరు అరెస్ట్



**లక్నో:** ఒక దళిత బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడ్డారు. బాలిక మిస్సింగ్‌పై పోలీసులు మూడు రోజుల పాటు వెతికారు. 600కు పైగా సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. చివరకు డాక్టర్‌తో సహా ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. దళిత కుటుంబానికి చెందిన 17 ఏళ్ల యువతిని ఇద్దరు వ్యక్తులు కిడ్నాప్ చేశారు. ఒకచోటకు ఆమెను తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు.కాగా, బాలిక అదృశ్యం గురించి ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సుమారు 600కు పైగా సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. డాక్టర్ మహమ్మద్ ఆదిల్ సహకారంతో నాజిమ్ ఆ బాలికను కిడ్నాప్ చేసినట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఆ బాలిక ఆచూకీ కోసం మూడు రోజులుగా వెతికారు. చివరకు శుక్రవారం ఆ బాలిక ఉన్న ప్రాంతాన్ని గుర్తించి ఆమెను రక్షించారు.మరోవైపు ఎదురుకాల్పుల్లో గాయపడిన నజీమ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సహ నిందితుడైన డాక్టర్ మహమ్మద్ ఆదిల్‌ను కూడా అరెస్టు చేశారు. ఆ ఇద్దరు నింది తులపై ఎస్సీ, ఎస్టీ చట్టం, పోక్సోతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. శనివారం వారిని న్యాయస్థానం ముందు హాజరుపరిచిన తర్వాత జ్యూడీషియల్ కస్టడీకి వెల్లడించారు.

### అనారోగ్యానికి గురైతే చాట్‌జీపీని అడుగుతున్నారు
## రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్



అనారోగ్యానికి గురైతే వైద్యుడి వద్దకు వెళ్లకుండా ఇంటర్నెట్ , చాట్‌జీపీటీ లో లక్ష ణాలను వెతికి.. తమకు ఫలానా వ్యాధి ఉందని నిర్ధారించుకుంటున్నారని, ఇది మంచితీరు కాదని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సూచించారు. అలా చూసుకునేవారి సంఖ్య దేశంలో రోజురోజుకీ పెరుగుతోందని తెలిపారు.శనివారం నోయిడాలో ఆయన మాట్లాడుతూ.. 'ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడం మంచి పరిణామమే. కానీ ఇంటర్నెట్‌లో కనిపించిన సమాచారంతోనే రోగ నిర్ధారణకు రావడం సరైంది కాదు. స్వల్పంగా ఛాతినొప్పి వచ్చినా ఆన్‌లైన్‌లో వెతికి తీవ్రమైన గుండె జబ్బు ఉందని కొందరు భయపడుతున్నారు. అదే నొప్పి.. ఆందోళన, కండరాల సమస్యలవల్ల కూడా రావచ్చు. కొందరు రోగులు వారికి ఉన్న లక్షణాలు చెప్పకుండా.. ఇంటర్నెట్‌లో చదివిన వ్యాధి పేరును వైద్యుడికి చెబుతున్నారు' అని ఆయన అన్నారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన రోగు లు.. స్థానిక భాషలోని పదాలతో లక్షణాలను చెప్పడం కూడా వైద్యులకు సవాలేనని రాజ్‌నాథ్ అన్నారు. ఛాతీలో 'దుక్ దుక్ ' గా ఉందని ఓ గ్రామీణుడు వైద్యుడికి చెప్పిన ఉదాహరణను ఆయన వివరించారు. వైద్య విద్యలో 'దుక్ దుక్' అనే లక్షణం గురించి ఎక్కడా ఉండదని చమత్కరించారు. యంత్రా లు శరీరంలో ఏం జరుగుతుందో గుర్తించగలవు.. కానీ రోగి మనసులోని భయం, ఆందోళనను అర్థం చేసుకోవడం వైద్యులకే సాధ్యమని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు.

# దౌత్యనీతి అంటే కేవలం టీ20 లు కాదు
## టెస్టులూ ఉంటాయ్ భారత విదేశాంగ మంత్రి



దౌత్యం, భౌగోళిక రాజకీయాలను ఎల్లప్పుడూ త్వరిత ఫలితాల దృష్టితో అంచనా వేయలేమని విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. కొన్ని అంతర్జాతీయ సవాళ్లకు సహనం, దీర్ఘకాలిక నిబద్ధత అవసరమని చెప్పారు. 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్' ను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రస్తుత దౌత్యనీతి 'టీ20 క్రికెట్' ను పోలి ఉందా.. అనే ప్రశ్నకు ఆయన ఈ మేరకు స్పందించారు.కార్యనిర్వాహక ప్రభుత్వ సేవలను తెలుసుకోవడం'అంతర్జాతీయ సంబంధాలు సుదీర్ఘమైన, అనిశ్చిత ప్రక్రియలతో కూడుకున్నవని, భౌగోళిక రాజకీయ సమస్యలకు ప్రభుత్వాలు, మీడియా త్వరితగతిన పరిష్కారాలు కోరుకుంటాయి. కానీ వీటి పరిష్కారం సుదీర్ఘకాలంలో రూపుదిద్దుకుంటుంది. అదే సమయంలో టీ20 మాదిరి మీడియాకు స్వల్పకాలిక పరిణామాలను అందించాల్సిన అవసరం ఉంది. అయితే వాస్తవ ప్రపంచంలో టెస్ట్ మ్యాచ్‌లూ ఉంటాయి. వాటి ఫలితాలు తక్కువ సమయంలో తేలిపోయేవి కావు. పశ్చిమాసియా యుద్ధం ఒక టీ20 మ్యాచ్‌లా ఉంటుందని అంతా భావించారు. కానీ అది ఏకంగా టెస్ట్ సిరీస్, అంతకంటే ఎక్కువకాలం సాగే ప్రక్రియగా మారింది' అని పేర్కొన్నారు.భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా గొలుసు సమస్యలు, మార్కెట్ అంతరాయా లతో కూడిన నేటి అనిశ్చిత ప్రపంచంలో వ్యాపార సంస్థలు, ప్రభుత్వాల కోసం జైశంకర్ నాలుగు సూత్రాలను సూచించారు. అంతరాయాల నుంచి తమను తాము కాపాడుకోవడం వ్యాపార సంస్థలు, ప్రభుత్వాల ప్రాధాన్య అంశంగా ఉండాలని చెప్పారు. 'డి-రిస్కింగ్' తన అతిపెద్ద మంత్రమని పేర్కొన్నారు. ఎక్కువ మంది భాగస్వాములు, అధిక సంఖ్యలో సరఫరా వనరులపై ఆధారపడాలని సూచించారు. ఎన్ని ఎక్కువ ఆప్షన్లు ఉంటే అంత సురక్షితంగా ఉంటారని తెలిపారు.

ప్రపంచ మార్కెట్లు తరచూ భౌగోళిక రాజకీయాలవల్ల ప్రభావితమవుతాయనే విషయాన్ని అంగీకరించాలన్నారు. ఇంధనం, ఎరువులు, రవాణా వంటివి దీనికి ఉదాహరణలని తెలిపారు. అంతరాయాలు ఎప్పుడైనా కలగవచ్చని అంచనా వేసి ముందుగానే ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. వైవిధ్యం పాటించి, పెట్టుబడులకు భద్రత కల్పించుకోవాలని చెప్పారు.

### చక్కెర ధరల పెరుగుదలపై నిరసనకు ముందు
## పౌర హక్కుల నేత తెహసీన్ గృహ నిర్బంధం



**న్యూఢిల్లీ:** ఈ20 ఇంధనం వివాదంతో పాటు చక్కెర ధరల పెరుగుదలపై శాంతియుత నిరసనకు ముందు పౌర హక్కుల సంఘం 'టీమ్ భారత్' వ్యవస్థాపకుడు తెహసీన్ పూనావాలాను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. అయితే ఆ పోలీసులకు తాను చెరుకు రసం ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ20 ఇంధనం తయారీలో చెరుకు వినియోగం వల్ల దేశంలో చక్కెర ధరలు పెరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద శనివారం శాంతియుత నిరసనకు హక్కుల సంఘం 'టీమ్ భారత్' పిలుపునిచ్చింది.కాగా, పౌర హక్కుల నేత తెహసీన్ పూనావాలా ఈ నిరసనలో పాల్గొనేందుకు సిద్ధమవుతుండగా ఢిల్లీ పోలీసులు ఆయన ఇంటికి చేరుకున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా ఆయనను గృహ నిర్బంధంలో ఉంచారు. శాంతిభద్రతల సమస్య తలెత్తవచ్చన్న అనుమానంతో తనను హౌస్ అరెస్ట్ చేసినట్లు పోలీసులు చెప్పారని తెహసీన్ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు తాను చెరుకు రసం ఇచ్చినట్లు పేర్కొన్నారు.మరోవైపు ఈ20 ఇంధనం వివాదంతో పాటు 'చక్కెర కుంభకోణం' కారణంగా చక్కెర ధరలు పెరుగుతున్నాయని తెహసీన్ పూనావాలా ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రాజకీయ పలుకుబడి ఉన్నవారే లబ్ధి పొందుతుండగా, వినియోగదారులు అధిక మూల్యం చెల్లిస్తున్నారని ఆయన విమర్శించారు.

### నాలుగేళ్లలోపు చిన్నారులకు ఆ మందులు వాడొద్దు
## కేంద్రం కీలక ఆదేశాలు



చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్లలోపు చిన్నారులకు క్లోర్‌ఫెనిరమైన్ మలేట్ ఫినైల్‌ఫ్రైన్ హైడ్రోక్లోరైడ్ తో కూడిన ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాల వాడకంపై కేంద్రం ఆంక్షలు విధించింది. ఈ ఔషధాల తయారీ, విక్రయాలు, పంపిణీని పరిమితం చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది.సాధారణంగా జలుబు, దగ్గు, అలర్జీ వంటి సమస్యల నివారణకు వాడే ఔషధాలలో ఈ కాంబినేషన్‌ను వినియోగిస్తారు. ఇకపై ఈ మందుల లేబుల్స్, ప్యాకేజీలపై 'ఈ ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్‌ను నాలుగేళ్ల లోపు పిల్లలకు ఇవ్వరాదు' అనే హెచ్చరికను తప్పనిసరిగా ముద్రించాలని ఔషధ తయారీ సంస్థలను ప్రభుత్వం ఆదేశించింది. నిపుణుల కమిటీ, డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ (డీటీఏబీ) చేసిన సిఫార్సుల మేరకు వెల్లడించింది.గతంలో 2025 ఏప్రిల్ 15న ఈ సమ్మేళనాలు కలిగిన కొన్ని ఎఫ్‌డీసీ మందులపై మాత్రమే ప్రభుత్వం ఇలాంటి ఆంక్షలు విధించగా.. తాజా ఉత్తర్వుల ద్వారా ఈ నిబంధనను అన్ని రకాల ఫార్ములేషన్లకు వర్తింపజేసింది. నాలుగేళ్లలోపు చిన్నారులపై ఈ మందులు ప్రతికూల ప్రభావంచూపే అవకాశం ఉందని, వీటికి బదులుగా సురక్షితమైన ప్రత్యామ్నాయ ఔషధా లు అందుబాటులో ఉన్నాయని నిపుణుల కమిటీ స్పష్టంచేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ -1940లోని సెక్షన్ 26ఏ కింద కేంద్ర ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

### ఆర్కెస్ట్రా ప్రదర్శన గుంపుపైకి
## దూసుకెళ్లిన బస్సు ఐదుగురు మృతి



**పాట్నా:** ఒక బాలుడి పుట్టిన రోజు సందర్భంగా 'ఆర్కెస్ట్రా' ప్రదర్శన ఏర్పాటు చేశారు. అదుపు తప్పిన ఒక బస్సు అక్కడ డ్యాన్స్ చేస్తున్న గుంపుపైకి దూసుకెళ్లింది. ఆ బాలుడి తండ్రితో సహా ఐదుగురు మరణించారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నది. బీహార్‌లోని బెట్టియాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం రాత్రి బెట్టియా నగర శివారు ప్రాంతంలో ఒక బాలుడి పుట్టిన రోజు సందర్భంగా రోడ్డు పక్కన 'ఆర్కెస్ట్రా' ప్రదర్శన ఏర్పాటు చేశారు. 'ఆర్కెస్ట్రా' బృందం పాటలకు బాలుడి తండ్రితో సహా పలువురు డ్యాన్స్ చేశారు.కాగా, ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ నుంచి బెట్టియా వస్తున్న బస్సు అదుపు తప్పింది. ఒక లారీని ఢీకొట్టకుండా తప్పించే ప్రయత్నంలో 'ఆర్కెస్ట్రా' ప్రదర్శన ముందు డ్యాన్స్ చేస్తున్న వారిపైకి ఆ బస్సు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో పుట్టిన రోజు జరుపుకుంటున్న బాలుడి తండ్రి దేవేంద్ర దూబేతో పాటు బంధువులైన మరో నలుగురు మరణించారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు.మరోవైపు గాయపడిన వారిని బెటియాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడి ంచారు.

### ఓటమి నుంచి పాఠాలు
## డీఎంకే కీలక తీర్మానాలు



**చెన్నై:** డీఎంకే పార్టీ అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో కీలక మార్పులు చేపట్టారు. పార్టీకి కొత్త రక్తాన్ని తీసుకురావడమే లక్ష్యంగా పలు కీలక పదవులకు వయోపరిమితి విధించారు. అదేవిధంగా వరుసగా రెండు పర్యాయాలకు మించి ఆ పదవుల్లో కొనసాగకుండా కొత్త నిబంధనలు తీసుకొచ్చారు. తమిళనాడు రాజధాని చెన్నైలో జరిగిన డీఎంకే కార్యవర్గ సమావేశంలో ఈ మార్పులకు సంబంధించిన తీర్మానాలకు ఆమోదం లభించింది.ఈ సంస్కరణలు పార్టీ సంస్థాగత వ్యవస్థలో కొత్త నాయకత్వానికి అవకాశం కల్పిస్తాయని డీఎంకే వర్గాలు తెలిపాయి. అదేవిధంగా తాజా మార్పులు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి పార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహం నింపుతాయని భావిస్తున్నారు.

కొత్త నిబంధనల ప్రకారం.. బ్రాంచ్ పార్టీ కార్యదర్శి పదవికి గరిష్ఠ వయోపరిమితిని 45 ఏళ్లుగా నిర్ణయించారు. మున్సి పల్, సిటీ, టౌన్ పంచాయతీ వార్డు కమిటీ కార్యదర్శుల వయసు 50 ఏళ్లకు మించకూడదు.టౌన్ పంచాయతీ పార్టీ కార్యదర్శులు, ఏరియా కమిటీ కార్యదర్శులు, సిటీ కమిటీ కార్యదర్శులకు గరిష్ఠ వయోపరి మితిని 60 ఏళ్లుగా నిర్ణయించారు.

# ఫ్రాన్స్‌లో తొలి హిందూ దేవాలయం
## సెప్టెంబర్‌లో ఘనంగా ప్రారంభం



**ఫ్రాన్స్:** ఫ్రాన్స్ లో హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ మొట్టమొదటి భారీ హిందూ దేవాలయాన్ని నిర్మించారు. ఈ దేవాలయం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. పారిస్ లోని బుస్సీ-సెయింట్-జార్జెస్ ప్రాంతంలో బోచాసన్వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ నిర్మించిన ఈ స్వామినారాయణ్ హిందూ మందిరాన్ని సెప్టెంబర్‌లో అంగరంగ వైభవంగా ప్రారంభించనున్నారు.ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 2 నుంచి 14వ తేదీ వరకు 13 రోజులపాటు 'ఫెస్టివల్ ఆఫ్ కల్చర్' పేరిట ప్రత్యేక సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలను బీఏపీఎస్ ఆధ్యాత్మిక గురువు మహంత్ స్వామి మహరాజ్ తన ఆశీస్సులతో పర్యవేక్షించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరవుతారని అంచనా వేస్తున్నారు.ఈ ఆలయ ప్రారంభోత్సవం, సాంస్కృతిక ఉత్సవాల గురించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సత్సంగ సభల్లో మార్చి, ఏప్రిల్ నెలల్లోనే బీఏపీఎస్ అధికారికంగా ప్రకటించింది. యూకే, యూరప్ దేశాల బీఏపీఎస్ హెడ్ యోగవివేక్‌దాస్ స్వామి ప్రత్యేక వీడియో సందేశం ద్వారా ఈ ఆలయ చారిత్రక ప్రాధాన్యతను, ఉత్సవాల వివరాలను తెలియజేశారు. ఈ ఆలయ నిర్మాణంలో ఒక విశేషం ఉంది.

# 117 ఏండ్ల ఎథెల్ కేటర్‌హామ్ ప్రపంచంలో జీవించి
## ఉన్న వారిలో అధిక వయసు ఉన్న వ్యక్తిగా రికార్డు



ఇంగ్లండ్‌లోని సర్రేలో నివసిస్తున్న ఎథెల్ కేటర్‌హామ్ శుక్రవారం 117వ పుట్టిన రోజు జరుపుకొన్నారు. దీంతో ఎథెల్ ప్రపంచంలోనే అధిక వయసు ఉన్న వ్యక్తిగా నిలిచారు. టైటానిక్ నౌక మునకకు మూడు సంవత్సరాల ముందు, రష్యన్ విప్లవానికి ఎనిమిది సంవత్సరాల ముందు ఎథెల్ జన్మించారు. ఆమె రెండు ప్రపంచ యుద్ధాలు చూశారు. గతేడాది ఏప్రిల్‌లో ప్రపంచంలోనే అధిక వయసు ఉన్న వ్యక్తిగా నిలిచిన సిస్టర్ ఇనా కనబారో లూకాస్ మరణించారు.2020లో 110 ఏండ్ల వయసులో కొవిడ్ బారిన పడి కోలుకున్న అత్యంత వృద్ధుల్లో ఆమె ఒకరిగా గిన్నిస్ రికార్డులోకి ఎక్కారు. హాంప్‌షైర్‌లోని షిప్టన్ బెల్లింగర్‌కు చెందిన ఆమె తన తల్లిదండ్రుల ఎనిమిది మంది సంతానంలో రెండో వ్యక్తి. కింగ్ ఎడ్వర్డ్ కాలం నాటి ప్రజల్లో జీవించి ఉన్న చివరి వ్యక్తి ఆమె. ఆమె 1927లో 18 ఏండ్ల టీనేజ్ వయసులో ఆమె భారతదేశానికి వచ్చి సైనిక కుటుంబంలోని పిల్లల సంరక్షకురాలిగా పనిచేశారు. 1931లో యూకేలో జరిగిన ఒక విందులో బ్రిటిష్ సైన్యంలో లెఫ్టినెంట్ కర్నల్‌గా పనిచేస్తున్న నార్మన్‌తో పరియం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారడంతో వివాహం చేసుకున్నారు. తరువాత వారు హాంకాంగ్‌లో నివసించారు. అక్కడ ఆమె ఒక నర్సరీ స్కూల్‌ను స్థాపించారు.1976లో భర్త మరణించడంతో బ్రిటన్‌కు తిరిగి వచ్చి తన కుమార్తెలను పెంచారు. వారు ఇప్పుడు జీవించిలేరు. ముగ్గురు మనుమరాళ్లు, ఐదుగురు మునిమనుమలు, మునిమునమరాళ్లు ఉన్నారు. ఏథెల్ చెల్లెలు గ్లాడిస్ బాబిలాస్ కూడా 104 ఏండ్ల 78 రోజులు జీవించారు. ఎథుల్ కెటర్‌హామ్ ఇంకో ఐదేండ్లు జీవిస్తే ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ జీవితకాల వ్యక్తిగా రికార్డు సృష్టించనున్నారు. ఈ రికార్డు ఫ్రాన్స్‌కు చెందిన జీన్ కాల్‌మెంట్ పేరిట ఉంది. 1997లో మరణించే నాటికి ఆమె వయసు 122 ఏండ్ల 164 రోజులుగా ఉంది.

# హాకీ ప్రపంచ కప్ కీలక మ్యాచ్‌లో టీమిండియా ఓటమి

హాకీ ప్రపంచకప్‌లో సెమీఫైనల్ బెర్త్ కోసం పోరాడుతున్న భారత్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. 2వ రౌండ్‌లో ప్రపంచ నంబర్ వన్ నెదర్లాండ్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో టీమిండియా 1-3 తేడాతో ఓటమి పాలైంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ మాత్రమే గోల్ చేయగా.. నెదర్లాండ్స్ మూడు గోల్స్‌తో మ్యాచ్‌ను సొంతం చేసుకుందిమ్యాచ్‌లో భారత్ బంతిపై మెరుగైన నియంత్రణ సాధించినప్పటికీ.. నెదర్లాండ్స్ చేసిన దాడులు మాత్రం మరింత ప్రభావవంతంగా నిలిచాయి. భారత జట్టు పలుమార్లు ప్రత్యర్థి గోల్‌పోస్ట్ వైపు దూసుకెళ్లినా.. కీలక సమయాల్లో గోల్స్ సాధించడంలో విఫలమైంది. మరోవైపు నెదర్లాండ్స్ లభించిన అవకాశాలను సమర్థంగా ఉపయోగించుకుంది. మూడు సార్లు బంతిని భారత గోల్‌పోస్ట్‌లోకి పంపి మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది.



**పూల్-ఈలో డచ్ జట్టుకు భారీ ఆధిక్యం**

భారత్‌పై విజయంతో నెదర్లాండ్స్ ఖాతాలో మొత్తం 6 పాయింట్లు చేరాయి. మరోవైపు హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని భారత్ 0 పాయింట్లతో కొనసాగుతోంది. నెదర్లాండ్స్ చేతిలో ఓటమితో భారత్ సెమీఫైనల్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. ఇక మిగిలిన మ్యాచ్‌ల్లో భారత్ తప్పక మెరుగైన ప్రదర్శన చేయాల్సి ఉంటుంది. సోమవారం అర్జెంటీనాతో భారత్ తలపడనుంది. మరోవైపు శుక్రవారం మహిళల జట్టు కూడా నెదర్లాండ్స్‌పై 0-2 తేడాతో ఓడిన సంగతి తెలిసిందే

# ఫుట్‌బాల్‌లోకి ఉసేన్ బోల్ట్ రీఎంట్రీ

ప్రపంచ అథ్లెటిక్స్‌లో తన వేగంతో చరిత్ర సృష్టించిన జమైకా దిగ్గజం ఉసేన్ బోల్ట్ మరోసారి ఫుట్‌బాల్ మైదానంలో కనిపించనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. మాంచెస్టర్‌కు చెందిన వైతెన్‌షా వెట్స్ ఎఫ్‌సీ రిజిస్టర్డ్ ఆటగాళ్ల జాబితాలో ఉసేన్ బోల్ట్ పేరు కనిపించింది. 35 ఏళ్లు పైబడిన ఆటగాళ్లతో కూడిన ఈ జట్టులో బోల్ట్ పేరు ఇంగ్లండ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ వెబ్‌సైట్‌లో శుక్రవారం దర్శనమిచ్చింది. అయితే ఈ సీజన్‌లో బోల్ట్ తమ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని వైతెన్‌షా వెట్స్ ఎఫ్‌సీ అధికారికంగా ధ్రువీకరించలేదు. దీంతో బోల్ట్ నిజంగా మైదానంలోకి దిగుతాడా? లేదా అన్నదానిపై ఆసక్తి నెలకొంది.

**స్టార్ ఆటగాళ్లతో వెట్స్ జట్టు**

వైతెన్‌షా వెట్స్ ఎఫ్‌సీ ఇప్పటికే పలువురు మాజీ ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ ఆటగాళ్లను ఆకర్షించింది. ఇంగ్లండ్ మాజీ స్ట్రైకర్ ఎమిల్ హెస్కీ, మాంచెస్టర్ యునైటెడ్ మాజీ కెప్టెన్ ఆంటోనియో వాలెన్సియా, ప్రీమియర్ లీగ్ ఛాంపియన్లు జోలియన్ లెస్కాట్, డానీ డ్రింక్‌వాటర్ ఈ సీజన్‌లో వెటరన్స్ జట్టు తరఫున ఆడనున్నట్లు సమాచారం. ఇలాంటి మాజీ స్టార్‌లతో కలిసి బోల్ట్ కూడా బరిలోకి దిగితే.. ఈ వెటరన్స్ జట్టు మ్యాచ్‌లపై



అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొనడం ఖాయం.

**అథ్లెటిక్స్ తర్వాత ఫుట్‌బాల్ వైపు..**

ఉసేన్ బోల్ట్ 2017 వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ అనంతరం అథ్లెటిక్స్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత చిన్ననాటి నుంచి తనకు ఇష్టమైన ఫుట్‌బాల్‌పై దృష్టి పెట్టాడు. 2018లో ఆస్ట్రేలియా ఏ-లీగ్ క్లబ్ సెంట్రల్ కోస్ట్ మారినర్స్ తరఫున స్నేహపూర్వక మ్యాచ్‌ల్లో బోల్ట్ రెండు గోల్స్ చేశాడు. అనంతరం ఆ క్లబ్‌తో ఒప్పందం చేసుకున్నప్పటికీ.. కేవలం ఎనిమిది వారాలకే ఆ బంధం ముగిసింది. 2019 ప్రారంభంలో ఫుట్‌బాల్‌కు కూడా బోల్ట్ వీడ్కోలు పలికాడు.

**40 ఏళ్ల వయసులో మరోసారి మైదానంలోకి**

ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన స్ప్రింటర్‌గా పేరొందిన బోల్ట్ ప్రస్తుతం 40 ఏళ్ల వయసులో ఉన్నాడు. 100 మీటర్ల ప్రపంచ రికార్డు ఇప్పటికీ అతడి పేరిటే ఉంది. ఇప్పుడు మాంచెస్టర్‌కు చెందిన వెటరన్స్ జట్టు జాబితాలో అతడి పేరు కనిపించడంతో అభిమానుల్లో కొత్త ఉత్సాహం మొదలైంది. అయితే క్లబ్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు బోల్ట్ ఈ సీజన్‌లో ఆడతాడని చెప్పడం తొందరపాటే.

# బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ట్రీసా-గాయత్రి జోడీకి కాంస్యం

ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళల జోడీ పుల్లెల గాయత్రి గోపిచంద్- ట్రీసా జాలీ కాంస్య పతకం సాధించింది. శనివారం జరిగిన మహిళల డబుల్స్ సెమీ ఫైనల్స్‌లో ట్రీసా-గాయత్రి జోడీ చైనాకు చెందిన లియు షెంగ్షు, టాన్ నింగ్ చేతిలో 21-18, 13-21, 8-21 తేడాతో ఓటమి పాలైంది. అయితే మహిళల డబుల్స్ విభాగంలో భారత్ చివరిసారిగా 2011లో పతకం సాధించింది. అప్పట్లో జ్వాలా గుత్తా-అశ్విని పొన్నప్ప కూడా కాంస్యం గెలిచారు. మళ్లీ 15 ఏళ్ల తర్వాత అదే విభాగంలో ట్రీసా-గాయత్రి కాంస్యం గెలిచి రికార్డు నెలకొల్పారు.

మ్యాచ్‌ను చైనా జోడీ దూకుడుగా ప్రారంభించినా.. భారత షట్లర్లు అద్భుతంగా పుంజుకున్నారు. కీలక సమయాల్లో వరుస పాయింట్లు సాధిస్తూ ఆధిపత్యం ప్రదర్శించిన ట్రీసా-గాయత్రి తొలి గేమ్‌ను 21-18తో సొంతం చేసుకున్నారు. రెండో గేమ్‌లో ఇరు జట్ల మధ్య పోరు నువ్వా-నేనా అన్నట్టుగా




సాగింది. స్కోరు 12-12తో సమం కావడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. అయితే ఆ తర్వాత టాన్ నింగ్-లియు షెంగ్షు జోడీ ఒక్కసారిగా గేర్ మార్చింది. వరుస పాయింట్లు సాధిస్తూ భారత జోడీపై ఒత్తిడి పెంచిన చైనా షట్లర్లు రెండో గేమ్‌ను 21-13తో గెలిచారు. దీంతో మ్యాచ్ నిర్ణాయత్మక మూడో గేమ్‌కు వెళ్లింది. మూడో గేమ్‌లో మాత్రం ట్రీసా-గాయత్రి జోడీ పెద్దగా ప్రతిఘటించలేకపోయింది. ఆరంభం నుంచే చైనా జోడీ ఆధిపత్యం కొనసాగించింది. భారత షట్లర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా 21-8తో మూడో గేమ్‌ను ముగించి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.

# అండర్ 20 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ భారత్ ఖాతాలో మరో మూడు పతకాలు

అండర్-20 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళా రెజ్లర్లు సత్తా చాటుతున్నారు. తాజాగా మరో మూడు పతకాలను ఖాతాలో వేసుకున్నారు. 68 కేజీల విభాగంలో మాన్సీ లాథర్ రజత పతకం సాధించగా.. 57 కేజీల్లో తాన్వి గుండేశ్ మగ్దుమ్, 59 కేజీల్లో కోమల్ కాంస్య పతకాలు గెలుచుకున్నారు. 68 కేజీల విభాగంలో ఫైనల్ పోరులో మాన్సీ లాథర్ చైనాకు చెందిన చెన్‌లింగ్ సాంగ్‌తో తలపడింది. హోరాహోరీగా సాగిన పోరులో మాన్సీ 1-2తో స్వల్ప తేడాతో ఓటమి చవిచూసింది. దీంతో స్వర్ణం చేజారినా.. రజతంతో మెరిసింది.

57 కేజీల కాంస్య పతక పోరులో తాన్వి గుండేశ్ మగ్దుమ్ అద్భుతంగా రాణించింది. కెనడాకు చెందిన అగ్నియా క్రకోవ్‌స్కాను 10-4తో చిత్తు చేసి కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. ఆ తర్వాత 59 కేజీల విభాగంలో కోమల్ కూడా మెరిసింది. హంగేరికి చెందిన ఎడా బాలాజ్‌ను 5-2తో ఓడించి కాంస్య పతకాన్ని దక్కించుకుంది

**ప్రపంచ ఛాంపియన్‌గా కాజల్!**

భారత యువ రెజ్లర్ కాజల్ ధోచక్ సంచలన



ప్రదర్శనతో 76 కేజీల విభాగంలో ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో చైనాకు చెందిన జింగ్రు సన్‌పై 7-0తో ఏకపక్ష విజయం సాధించి స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. 18 ఏళ్ల కాజల్‌కు ఇది మరో ప్రతిష్ఠాత్మక విజయం. ఇప్పటికే 2024 అండర్-17 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 69 కేజీల టైటిల్, 2025 అండర్-20 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 72 కేజీల టైటిల్ సాధించింది. ఈ ఏడాది అండర్-23 ఆసియా ఛాంపియన్‌షిప్, బుడాపెస్ట్ ర్యాంకింగ్ సిరీస్‌లోనూ స్వర్ణాలు గెలిచింది.

72 కేజీల విభాగంలో తను శర్మ స్వర్ణం కోసం చివరి వరకు పోరాడింది. జపాన్‌కు చెందిన చిసాటో యోషిడాతో జరిగిన ఫైనల్లో తీవ్రంగా పోరాడిన తను.. 3-5తో ఓడిపోయి రజతంతో సరిపెట్టుకుంది. 62 కేజీల ఫైనల్లో సవితకు మాత్రం జపాన్ రెజ్లర్ సాకురా ఓనిషి నుంచి గట్టి పోటీ ఎదురైంది. సాంకేతిక ఆధిపత్యంతో 2-12తో ఓటమి ఎదురైనా.. టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబర్చిన సవిత రజతం సాధించింది.

# రాజస్థాన్ రాయల్స్‌కు బిగ్ షాక్
## ముంబై ఇండియన్స్ సంచలన నిర్ణయం

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్ కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్.. రాజస్థాన్ రాయల్స్ మాజీ కీలక అధికారి, భారత మాజీ క్రికెటర్ జుబిన్ భారుచాను తమతో కలుపుకుంది. భారుచాను 'డైరెక్టర్ ఆఫ్ పెర్ఫార్మెన్స్'గా నియమిస్తున్నట్లు ఎంఐ శనివారం అధికారికంగా ప్రకటించింది. ముంబై ఇండియన్స్ వ్యవస్థలోని వివిధ పనితీరు విభాగాలను సమన్వయం చేస్తూ జట్టు నాయకత్వ బృందంతో కలిసి భారుచా పనిచేయనున్నాడు. 16 ఏళ్లుగా రాజస్థాన్ రాయల్స్‌తో అనుబంధం కొనసాగించిన ఆయన.. ఇప్పుడు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీలో కీలక పాత్ర పోషించనున్నాడు.

**ఆర్ఆర్‌తో 16 ఏళ్ల ప్రయాణం..**

జుబిన్ భారుచాకు ఐపీఎల్‌లో సుదీర్ఘ అనుభవం ఉంది. 2008లో తొలి ఐపీఎల్ సీజన్ నుంచే రాజస్థాన్ రాయల్స్‌తో అతడి అనుబంధం కొనసాగుతోంది. తొలుత టీమ్ డైరెక్టర్‌గా పనిచేసిన ఆయన 2015 వరకు ఆ బాధ్యతల్లో ఉన్నాడు. ఆ తర్వాత 2016-17లో ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్)కు టెక్నికల్ డైరెక్టర్‌గా పనిచేశారు. 2018లో తిరిగి రాజస్థాన్ రాయల్స్‌లో చేరి డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ ఆపరేషన్స్, హై




పెర్ఫార్మెన్స్ విభాగాల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు.భారుచా పర్యవేక్షణలో రాజస్థాన్ రాయల్స్ నుంచి పలువురు భారత ఆటగాళ్లు మెరుగైన క్రికెటర్లుగా ఎదిగారు. సంజు శాంసన్‌కు వ్యక్తిగతంగా మెంటార్‌గా వ్యవహరించిన అతడు.. యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, వైభవ్ సూర్యవంశీ వంటి యువ ఆటగాళ్ల అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషించారు. తలేగావ్‌లోని రాజస్థాన్ రాయల్స్ హై పెర్ఫార్మెన్స్ సెంటర్‌లో యువ ప్రతిభను గుర్తించి తీర్చిదిద్దడంలో భారుచా ప్రత్యేక ముద్ర వేశారు.

**ఎంఐలో భారీ బాధ్యతలు**

ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్‌కు ముంబై ఇండియన్స్ అర్హత సాధించలేకపోవడంతో ఫ్రాంచైజీలో కీలక మార్పులు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో భారుచాకు విస్తృతమైన బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తోంది.

ముఖ్యంగా స్కౌటింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ఏడాది పొడవునా ఆటగాళ్ల అభివృద్ధి కార్యక్రమాలను మెరుగుపరచడం, ఆఫ్‌సీజన్ స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి పెట్టడం వంటివి భారుచా ప్రధాన బాధ్యతల్లో ఉండనున్నాయి. పురుషుల జట్టుతో పాటు మహిళల జట్టులోనూ టాలెంట్ స్కౌటింగ్ నెట్‌వర్క్‌ను విస్తరించే పనిని ఆయన చేపట్టనున్నట్లు సమాచారం.

# ప్రపంచ మాజీ బాక్సింగ్ ఛాంపియన్ జొలాని దారుణ హత్య

దక్షిణాఫ్రికాకు చెందిన ప్రపంచ మాజీ బాక్సింగ్ ఛాంపియన్ జొలాని టెటే(38) శనివారం దారుణ హత్యకు గురయ్యారు. ఈస్టర్న్ కేప్‌లోని ఆయన నివాసం వద్ద గుర్తు తెలియని దుండగులు కాల్చి చంపినట్లు అధికారులు వెల్లడించారు. దక్షిణాఫ్రికా క్రీడలు, కళలు, సాంస్కృతిక శాఖ మంత్రి వెల్లడించిన వివరాల ప్రకారం.. జొలాని టెటే తన కారులో బయటకి వెళ్లి ఇంటికి చేరుకున్నాడు. గేటు తెరుచుకునే వరకు బయటే కారులో వేచి ఉన్నాడు. ఇంతలోనే ఇద్దరు గుర్తు తెలియని దుండగులు తుపాకీలతో కాల్పులు జరిపి పరారయ్యారు. ఈ ఘటనలో జొలాని మరణించగా.. అదే కారులో ఉన్న ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

**ప్రపంచ టైటిళ్ల నుంచి గిన్నిస్ రికార్డు వరకు..**

జొలాని టెటే తన కెరీర్‌లో ఎన్నో కీలక విజయాలు అందుకున్నాడు. 2007-2008లో డబ్ల్యూబీఎఫ్ ప్రపంచ టైటిల్, 2017,



2019లో డబ్ల్యూబీఓ బాంటమ్‌వెయిట్ ప్రపంచ టైటిల్ గెలుచుకున్నాడు. 2017లో సిబోనిసో గోన్యాపై ప్రపంచ టైటిల్ పోరులో టెటే కేవలం 11 సెకన్లలోనే నాకౌట్ విజయం సాధించాడు. తొలి పంచ్‌తోనే ప్రత్యర్థిని పడగొట్టిన టెటే విజయం.. ప్రపంచ టైటిల్ పోరులో అత్యంత వేగవంతమైన నాకౌట్‌లలో ఒకటిగా నిలిచి గిన్నిస్ రికార్డులకెక్కింది. టెటే ప్రొఫెషనల్ కెరీర్‌లో 29 విజయాలు, 22 నాకౌట్లు, 4 ఓటములు, ఒక నో-కాంటెస్ట్ నమోదు చేశారు. 2022 జులైలో లండన్‌లోని వెంబ్లీ అరేనాలో జాసన్ కన్నింగ్‌హామ్‌పై సాధించిన విజయం ఆయన చివరి బౌట్‌గా నిలిచింది.

## కోహ్లీ కాదు సచినే గొప్ప ఆ దేశాల్లోనే
### అసలు సత్తా తెలుస్తుంది ఆకాశ్ చోప్రా




భారత క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ మధ్య పోలిక మరోసారి చర్చనీయాంశంగా మారింది. సౌతాఫ్రికా మాజీ ప్లేయర్ ఏబీ డివిలియర్స్.. సీమింగ్ పరిస్థితుల్లో సచిన్ కంటే కోహ్లీనే గొప్ప అంటూ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఇదే విషయంపై భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా తన అభిప్రాయాన్ని చెప్పాడు. సేనా (సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లో ప్లేయర్ల గణాంకాలను పరిశీలిస్తే వారి అసలు సామర్థ్యం తెలుస్తుందని చోప్రా వెల్లడించాడు.

'సేనా దేశాల్లోనే ప్లేయర్ల అసలు సత్తా తెలుస్తుంది. సచిన్ 63 మ్యాచ్‌ల్లో 5,387 పరుగులు చేశాడు. అతడి సగటు 51.30. 17 సెంచరీలు, 23 అర్ధసెంచరీలు ఉన్నాయి. కోహ్లీ 48 మ్యాచ్‌ల్లో 3,781 పరుగులు చేశాడు. అతడి సగటు 41.54. సెంచరీలను పక్కనపెట్టినా సగటులో గణనీయమైన తేడా ఉంది. అయితే దక్షిణాఫ్రికాలో మాత్రం కోహ్లీ సచిన్‌ను అధిగమించాడు. అక్కడ సచిన్ 15 టెస్టుల్లో 1,161 పరుగులు చేసి 46.44 సగటుతో కొనసాగగా.. ఐదు సెంచరీలు సాధించాడు. కోహ్లీ తొమ్మిది మ్యాచ్‌ల్లో 49.50 సగటుతో 2 సెంచరీలు, 4 అర్ధసెంచరీలు నమోదు చేశాడు. దక్షిణాఫ్రికా పిచ్‌పై బ్యాటింగ్ చేయడం సులువైన విషయం కాదు. అక్కడ అందరి సగటూ పడిపోతుంది. సచిన్ సగటు కూడా 46.44కి తగ్గింది. కానీ కోహ్లీ అక్కడ 49.50 సగటుతో సచిన్‌ను అధిగమించాడు. సచిన్‌పై కోహ్లీ పైచేయి సాధించిన ఏకైక దేశం ఇదే. కానీ మిగతా మూడు దేశాల్లో సచిన్‌దే ఆధిపత్యం. దీనిబట్టి నా అభిప్రాయం ప్రకారం.. సచినే గొప్ప' అని చోప్రా వివరించాడు.

# పరాజయాలను పతనంగా చూడొద్దు భారత టెస్టు క్రికెట్ గాడి తప్పలేదు గంభీర్

భారత టెస్టు క్రికెట్ గాడి తప్పలేదని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. ఇటీవల ఎదురైన పరాజయాలను జట్టు పతనంగా చూడొద్దని తెలిపాడు. ర్యాంకింగ్స్, సోషల్ మీడియాలో వచ్చే లైక్స్, వ్యూస్ తనకు పట్టవని.. ట్రోఫీలు గెలవడమే తన పని అని గంభీర్ వెల్లడించాడు. భారత్-శ్రీలంక రెండో టెస్టు ఆగస్టు 23 నుంచి కొలంబో వేదికగా ప్రారంభం కానుంది. ఈ క్రమంలో శనివారం




గంభీర్ మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. టీమిండియా ప్రదర్శనపై వస్తోన్న విమర్శల గురించి స్పందిస్తూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'నాకు ర్యాంకింగ్స్ ముఖ్యం కాదు. సోషల్ మీడియాలో వచ్చే లైక్స్, వ్యూస్, విమర్శలతో నాకు పని లేదు. మేం టెస్టుల్లో ఇబ్బంది పడుతున్నామనే వాదనలో అర్థం లేదు. ఇంగ్లండ్ పర్యటన తర్వాత మేం మంచి క్రికెట్ ఆడుతున్నాం. నా పని ట్రోఫీలు గెలవడం. నేను దాని గురించే ఆలోచిస్తా. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో భారత జట్టులో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. జట్టు ఇంకా పరివర్తన దశలోనే ఉంది. కొలంబో టెస్టులో తుది జట్టును ఎంపిక చేసేటప్పుడు 20 వికెట్లు తీయగల అత్యుత్తమ బౌలింగ్ దళాన్ని బరిలోకి దింపేందుకు ప్రయత్నిస్తాం.కెప్టెన్‌పైనా ఆధారపడి ఉంటుంది.

ఒకటి, రెండు మ్యాచ్‌ల ఆధారంగా ఆటగాళ్లపై వేటు వేసేలా నిర్ణయం తీసుకునే ఉద్దేశం లేదు. క్రికెట్‌లో ఎత్తుపల్లాలు సహజం..

యువ ఆటగాళ్లకు తగినంత సమయం ఇచ్చి అండ గా నిలవాల్సిన అవసరం ఉంది' అని గంభీర్ వివరించాడు

# డబ్బులు ఇవ్వకుండా వేధింపులు

## పోలీసులను ఆశ్రయించిన లాపతా లేడీస్ నటుడు



లాపతా లేడీస్' నటుడు సతేంద్ర సోని ప్రముఖ సినీ నిర్మాత పుష్పేంద్ర సింగ్, ఆయన భార్య ప్రగతి చౌహాన్‌లపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. 'పెయిడ్ పాల్కి' సినిమా షూటింగ్ సమయంలో పారితోషికం ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు, తన ఎత్తును చూసి వేధించి, భౌతిక దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారుమధ్యప్రదేశ్‌లోని షూటింగ్ లొకేషన్‌లో తనకు సరైన వసతులు కల్పించలేదని, వ్యానిటీ వ్యాన్ లేకపోగా, పాచిపోయిన ఆహారం పెట్టారని సోని తెలిపారు. బకాయిల కోసం నిలదీస్తే నిర్మాత భార్య ప్రగతి చౌహాన్ తనను దూషించి, మిగతా డబ్బులు ఇవ్వనని బెదిరించారని వాపోయారు. ప్రాజెక్ట్ నుంచి తప్పుకుంటామన్న తమపై దాడి చేశారని, ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించారని ఆరోపించారు. కాగా.. ఈ ఘటనపై ముంబైలో జీరో ఎఫ్‌ఐఆర్ నమోదైంది. మరోవైపు సతేంద్ర సోనితో పాటు బాధిత నటులకు ఆల్ ఇండియన్ సినీ వర్కర్స్ అసోసియేషన్ మద్దతు ప్రకటించింది.

# జగ్గీ వాసుదేవ్ మాటలతో సినిమాలకు గుడ్‌బై రూ.2 కోట్ల

## అప్పులపాలై కూరగాయలు అమ్మిన నటుడు



బాలీవుడ్ ప్రముఖ సిట్‌కామ్ 'సారాభాయ్ వర్సెస్ సారాభాయ్' సీరియల్‌తో రోమేష్ సారాభాయ్‌గా కోట్లాది మంది ప్రేక్షకులను అలరించిన ప్రముఖ నటుడు రాజేష్ కుమార్ జీవితంలో ఊహించని కష్టాలు ఎదురయ్యాయి. ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గీ వాసుదేవ్ మాటలతో ప్రేరణ పొందిన అతడు, నటనకు దూరంగా ఉంటూ వ్యవసాయం బాట పట్టి చివరకు దాదాపు రూ. 2 కోట్ల అప్పులపాలయ్యారు. ఈ విషయాన్ని తాజాగా ఒక ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చాడు.

2017లో సద్గురు చేపట్టిన 'ర్యాలీ ఫర్ రివర్స్' ప్రచారంలో పాల్గొన్న రాజేష్ కుమార్.. "మీ రాష్ట్రం నుంచి నాకు వంద మంది యువకులను ఇవ్వండి, వ్యవసాయ రూపురేఖలను మారుస్తా.. కానీ మూడేళ్లపాటు దాని గురించి మాత్రం నన్ను ఏమీ అడగవద్దంటూ సద్గురు చెప్పిన వ్యాఖ్యలకు ప్రభావితమై 2017లో నటనకు స్వస్తి చెప్పి తన స్వస్థలమైన బీహార్‌లోని గయాకు వెళ్లి వ్యవసాయంపై మక్కువతో ఆ రంగంలోకి అడుగుపెట్టారు రాజేష్.

అయితే, ఆయన వ్యవసాయ ప్రయాణం ఏమాత్రం సాఫీగా సాగలేదు. మొదట్లో ప్లాంటేషన్ పనులు ప్రారంభించగా, సరిగ్గా అప్పుడే ఆ ప్రాంతంలో 35 ఏళ్ల తర్వాత భారీ వరదలు వచ్చి అంతా నాశనం చేశాయి. ఆ తర్వాత మరోసారి 15 వేల చెట్లను నాటగా, కోవిడ్ మహమ్మారి అడ్డంకిగా మారింది. చివరి ప్రయత్నంగా బోర్లు వేయడానికి ప్రయత్నిస్తే, నీటి జాడ లేక 500 అడుగుల లోతు వరకు నీటి చుక్క కూడా పడలేదు. ఇలా వరుస వైఫల్యాలు, చేతిలో ఆదాయం లేకపోవడంతో ఆయన దాదాపు రూ. 2 కోట్ల వరకు అప్పులపాలయ్యారు. ఈ కష్టకాలంలో పూట గడవడం కూడా కష్టమైపోయి, చివరికి తన కొడుకు చదువుతున్న పాఠశాల బయటే కూరగాయలు అమ్మే దుస్థితికి చేరుకున్నట్లు తెలిపారు. అయితే ఆధ్యాత్మికత వలన తాను ఎలాంటి డిప్రెషన్ లేదా ఆందోళనకు గురికాలేదని రాజేష్ కుమార్ తెలిపారు. ఈ ప్రయాణాన్ని తాను వైఫల్యంగా చూడనని, ఎంతో నేర్చుకున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన ఆర్థిక పరిస్థితి కుదుటపడటంతో అప్పులన్నీ తీరిపోయి, కేవలం 10 నుంచి 15 శాతం మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆయన మళ్లీ బాలీవుడ్‌లోకి రీఎంట్రీ నటిస్తున్నారు.

# చిరంజీవికి నాగబాబు వినూత్న బర్త్‌డే గిఫ్ట్

## కదంబ వృక్షం నాటి పర్యావరణ సందేశం





టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, అభిమానులు సోషల్ మీడియా ద్వారా మెగాస్టార్‌కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అయితే చిరంజీవి సోదరుడు నాగబాబు మాత్రం అన్నయ్య పుట్టిన రోజును వినూత్నంగా, పర్యావరణానికి మేలు చేసే విధంగా జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడు, ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్న నాగబాబు హైదరాబాద్‌లోని కోకాపేటలో మొక్కలు నాటి తన అన్నయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆడంబరంగా వేడుకలు నిర్వహించడం కంటే పర్యావరణానికి ఉపయోగపడే పని చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.చిరంజీవి బర్త్‌డే సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలోని ప్రసిద్ధ కడియం నర్సరీల నుంచి ప్రత్యేకంగా కదంబ వృక్షం మొక్కను తెప్పించారు నాగబాబు. దీనిని హైదరాబాద్‌లోని కోకాపేటలో నాటారు. ఈ చెట్టును 'కదంబవాసిని'గా కూడా పిలుస్తారని, సుమారు ఒకటిన్నర నుంచి రెండేళ్ల వయసున్న ఈ మొక్క వేగంగా, ఏపుగా పెరిగే లక్షణం కలిగి ఉందని తెలిపారు. కదంబ వృక్షం దట్టమైన పచ్చదనాన్ని అందించడంతో పాటు చల్లని నీడను ఇస్తుందని నాగబాబు వివరించారు. అంతేకాకుండా టెన్నిస్ బాల్ ఆకారంలో ప్రత్యేకమైన, సువాసన వెదజల్లే పూలు ఈ చెట్టుకు పూస్తాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ఇలాంటి చెట్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.అన్నయ్య పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని నాగబాబు తెలిపారు. తాత్కాలికమైన ఆడంబరాలతో వేడుకలు చేసుకోవడం కంటే, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఒక మొక్కను నాటడం అత్యంత అర్థవంతమైన బహుమతి అని ఆయన పేర్కొన్నారు. మన ప్రియమైన వారి పుట్టినరోజులు, ప్రత్యేక సందర్భాల్లో కనీసం ఒక్క మొక్కనైనా నాటాలి. ఈ రోజు మనం చేసే చిన్న ప్రయత్నమే రేపటి తరాలకు గొప్ప బహుమతిగా మారుతుంది అంటూ నాగబాబు పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు సందేశం ఇచ్చారు. అన్నయ్య చిరంజీవికి శుభాకాంక్షలు తెలుపుతూ.. "హ్యాపీ బర్త్‌డే అన్నయ్యా! ఈ చెట్లలాగే మీ కీర్తి, మీ ప్రేరణ నిరంతరం ఎదుగుతూనే ఉండాలి" అంటూ ప్రేమతో కూడిన సందేశాన్ని పంచుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు మెగా కుటుంబం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని నాగబాబు తెలిపారు. కుటుంబ సభ్యుల పేర్లతో ఇప్పటికే 120కి పైగా మొక్కలు నాటినట్లు వెల్లడించారు. పవన్ కల్యాణ్, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్, నిహారిక కొణిదెలతో పాటు ఇతర కుటుంబ సభ్యుల పేర్లతో కూడా మొక్కలు నాటినట్లు ఆయన పేర్కొన్నారు.

# తమిళ చిత్ర పరిశ్రమలో సంక్షోభం సెప్టెంబర్ 1

## నుంచి కొత్త సినిమాల విడుదల బంద్




కోలీవుడ్‌లో థియేటర్లు మరియు ఓటీటీ (రాబు) వేదికల మధ్య నెలకొన్న వివాదం తారాస్థాయికి చేరింది. తమిళ చిత్ర పరిశ్రమలో ఉద్రిక్త పరిస్థితుల నడుమ తమిళ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ మరియు తమిళనాడు యాక్టివ్ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ సంయుక్తంగా అత్యంత కీలకమైన సంచలన నిర్ణయం తీసుకున్నాయి.వచ్చేనెల సెప్టెంబర్ 1వ తేదీ నుంచి కొత్త తమిళ సినిమాల థియేట్రికల్ విడుదలతో పాటు, అన్ని రకాల సినిమా షూటింగ్‌లు మరియు పోస్ట్ ప్రొడక్షన్ పనులను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించాయి. సినిమా థియేటర్లలో విడుదలైన కనీసం 8 వారాల (రెండు నెలలు) తర్వాతే చిత్రాలను ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో స్ట్రీమింగ్ చేయాలనే డిమాండ్‌పై థియేటర్ల యజమానులు, డిస్ట్రిబ్యూటర్లు పట్టుబడుతున్నారు.

అయితే, ఈ నిబంధనలను ఏకపక్షంగా తమపై రుద్దడాన్ని నిర్మాతల వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ ఏకపక్ష నిర్ణయాల వల్ల పరిశ్రమకు ప్రతిఏటా కోట్లాది రూపాయల ఆర్థిక నష్టం వాటిల్లుతోందని, దీనిపై స్పష్టత వచ్చే వరకు వెనక్కి తగ్గేది లేదని నిర్మాతలు స్పష్టం చేశారు. ఈ వివాదం కేవలం థియేటర్లు, ఓటీటీలకే పరిమితం కాకుండా కోలీవుడ్‌లో పెద్ద ఎత్తున సంక్షోభానికి దారితీసింది. ఈ ఇబ్బందుల నుంచి గట్టెక్కేందుకు, పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై తమిళనాడు ప్రభుత్వం జోక్యం చేసుకుని తగిన పరిష్కారం చూపాలని ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ కోరుతోంది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు సంబంధిత శాఖల మంత్రులను కలిసి వినతి పత్రం సమర్పించనున్నట్లు వారు వెల్లడించారు. సెప్టెంబర్ 1 నుంచి అన్ని రకాల సినీ కార్యకలాపాలు నిలిచిపోనుండటంతో తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్రమైన అనిశ్చితి నెలకొంది.

# అమ్మే నా ప్రపంచం దర్శకుడిగా మారుతున్న

## విజయ్ కొడుకు జేసన్ మనసులోని మాటలు



తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ తనయుడు జేసన్ సంజయ్ ప్రస్తుతం తన తొలి సినిమా 'సిగ్మా' ప్రమోషన్స్‌తో ఫుల్ బిజీగా ఉన్నారు. సందీప్ కిషన్ హీరోగా, లైకా ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రంతో ఆయన దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలలో జేసన్ సంజయ్ తన కుటుంబానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన తల్లిదండ్రులు, సోదరితో ఉన్న అనుబంధం గురించి ఆయన చాలా ఓపెన్‌గా మాట్లాడారు.తన జీవితంలో అమ్మ సంగీత పాత్ర ఎంత ముఖ్యమైనదో చెబుతూ జేసన్ భావోద్వేగానికి గురయ్యారు. "మా అమ్మ నా జీవితంలో అతిపెద్ద పిల్లర్. ఆమె రోజులో 24 గంటలూ నన్ను, మా చెల్లెలి గురించే ఆలోచిస్తూ ఉంటుంది. ఒకరోజు నేను ఆమెకు ఫోన్ చేయడం మర్చిపోతే చాలు, వెంటనే ఆమె నాకు రీచ్‌అవుట్ అయి 'ఈరోజు ఏం జరిగింది? అంతా బానే ఉందా?' అని ఆరా తీస్తుంది" అంటూ అమ్మ ప్రేమ గురించి చెప్పుకొచ్చారు. అలాగే తన తల్లిదండ్రుల గురించి మాట్లాడుతూ.. అమ్మ, నాన్నల దగ్గర కొన్ని విషయాలు పంచుకోవడానికి తాను కొంచెం భయపడతానని, ఎందుకంటే ఆ తరహా ఫ్రీ స్పేస్ వాళ్ళు తనకు చిన్నప్పుడు ఇవ్వలేదని నవ్వుతూ చెప్పారు. అయితే పేరెంట్స్‌తో చెప్పలేని ఎన్నో విషయాలను తాను తన సోదరితో మాత్రమే పూర్తిగా పంచుకుంటానని, ఆమె తన బెస్ట్ కాన్ఫిడెంట్ అని వెల్లడించారు.ఇక నాన్న విజయ్ గురించి చెబుతూ.. తన తండ్రి గురించి తనకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. ఇండస్ట్రీలో ఎవరి ప్రమేయం లేకుండా సొంతంగా కష్టపడి ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని విజయ్ తనకు సూచించినట్లు జేసన్ గుర్తుచేసుకున్నారు. కాగా, జేసన్ సంజయ్ దర్శకత్వం వహిస్తున్న 'సిగ్మా' సినిమా అక్టోబర్ 2వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.

# చిరు బర్త్‌డేకు బన్నీ స్పెషల్ విషెస్

## హ్యాష్‌ట్యాగ్ వెనుక అసలు అర్థమిదే



మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా తెలుగు చిత్రసీమ అంతా పండగ వాతావరణంలో మునిగిపోయింది. సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా మెగాస్టార్‌కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చేసిన ఓ ప్రత్యేక ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా ఆయన ఉపయోగించిన హ్యాష్‌ట్యాగ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ అల్లు అర్జున్, "మన ఏకైక మెగాస్టార్ చిరంజీవి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయన మా అందరికీ ఎంతో అండగా నిలిచారు. మాలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తూ, మమ్మల్ని ముందుకు నడిపించారు" అంటూ తన అభిమానాన్ని వ్యక్తం చేశారు.అయితే ఈ ట్వీట్ చివరలో పెట్టిన అనే పదాలే ఇప్పుడు నెటిజన్లలో ఆసక్తికర చర్చకు కారణమయ్యాయి. అల్లు అర్జున్ ఈ హ్యాష్‌ట్యాగ్‌కు నేరుగా అర్థం చెప్పకుండా అని పేర్కొన్నారు. దీని అర్థం అంటే.. విషయం తెలిసిన వారికి దాని వెనుక ఉన్న అసలు అర్థం అర్థమవుతుందన్నట్లుగా బన్నీ ఈ ట్వీట్ చేశారు.అయితే అల్లు అర్జున్ గతంలో ఓ సందర్భంలో చేసిన వ్యాఖ్యను గుర్తు చేసుకుంటే ఈ హ్యాష్‌ట్యాగ్ వెనుక ఉన్న భావం సులభంగా అర్థమవుతోంది. "కట్టే కాలే వరకు చిరంజీవి ఫ్యాన్" అంటూ బన్నీ గతంలో చెప్పిన మాట అభిమానులకు ఇప్పటికీ గుర్తుంది. అప్పట్లో ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. ఇప్పుడు అదే మాటను షార్ట్ ఫార్మ్‌లో ఉపయోగిస్తూ చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని మరోసారి చాటుకున్నారని అభిమానులు భావిస్తున్నారు.అల్లు అర్జున్ నేడు భారతీయ సినిమా స్థాయిలో భారీ స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్నప్పటికీ, చిరంజీవి పట్ల తనకున్న గౌరవం, అభిమానాన్ని ఎన్నో సందర్భాల్లో వ్యక్తం చేశారు. మెగాస్టార్ నుంచి స్ఫూర్తి పొందిన తరం హీరోల్లో అల్లు అర్జున్ కూడా ఒకరు. చిరంజీవి నిర్మించుకున్న అద్భుతమైన కెరీర్, ఆయన డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్, కష్టపడే తత్వం.. బన్నీతో పాటు ఎంతో మంది నటులకు స్ఫూర్తిగా నిలిచాయి.తాజా ట్వీట్‌లో కూడా చిరంజీవిని కేవలం కుటుంబ సభ్యుడిగా మాత్రమే కాకుండా, "మా అందరికీ గొప్ప అండ.. ప్రతి ఒక్కరిని స్ఫూర్తిపరిచి ఎదిగేలా చేసిన వ్యక్తి" అంటూ అల్లు అర్జున్ కొనియాడడం ప్రత్యేకంగా నిలిచింది.

### డీసీ సినిమా కోసం లోకేష్ కనగరాజ్

### కష్టాలు గాయం అయినా తగ్గేదేలే



దర్శకుడిగా కోలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, వరుస సంచలన విజయాలతో దూసుకుపోతున్న లోకేష్ కనగ రాజ్ కేవలం మేకింగ్‌లోనే కాకుండా నటన లోనూ తన ప్రతిభను చాటుకుంటున్నారు. ముఖ్యంగా ఆయన 'ఐజ' చిత్రంలో ఒక విలక్షణమైన మరియు పవర్‌ఫుల్ పాత్రలో నటించి ప్రేక్షకులను ఎంతగానో అలరించడమే కాకుండా ఘన విజయాన్ని అందుకు న్నారు. అయితే తెరపై కనిపించిన ఆ కొన్ని నిమిషాల అద్భుతమైన నటన వెనుక ఆయన పడిన కష్టం, ఎదుర్కొన్న సవాళ్లకు సంబం ధించిన విషయాలు ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఈ సినిమాలోని పాత్ర డిమాండ్ మేరకు లోకేష్ కనగరాజ్ తన శరీరాన్ని పూర్తిగా మార్చుకోవాల్సి వచ్చింది. దీనికోసం ఆయన కఠినమైన డైట్ పాటిస్తూ, ముఖ్యంగా లోయర్ బాడీ వర్కవుట్స్ చేస్తూ శారీరకంగా విపరీతంగా శ్రమించారు. ఇందుకు సంబంధించిన ఒక మేకింగ్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడి యాలో వైరల్ అవుతుండగా, ఆయన పడిన కష్టాన్ని చూసి అభిమానులు ఆశ్చర్యపో తున్నారు.

# నన్ను కొట్టారు ఐఫోన్ దొంగిలించారు వేములవాడ

## పోలీసులకు ఫోక్ సింగర్ మాధురి రాథోడ్ ఫిర్యాదు

వేములవాడ పట్టణంలో ఇటీవల జరిగిన ఒక వివాదం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఫోక్ సాంగ్స్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆర్టిస్టులు ఈశ్వర్ సాయి, మాధురి రాథోడ్‌ల వ్యక్తిగత వ్యవహారం బహిరంగంగా రచ్చకెక్కింది. ఇటీవలే విడుదలైన 'ప్రమీల' అనే ఫోక్ సాంగ్‌లో ఈ ఇద్దరూ జంటగా నటించి ప్రేక్షకులను అలరించారు. అయితే, ఆ పరిచయం కాస్తా వ్యక్తిగతంగా మారడంతో ఒక హోటల్‌లో వారు ఏకంతంగా ఉండగా.. వారిని రెడ్‌ హ్యాండెడ్‌గా పట్టుకుంది ఈశ్వర్ భార్య శరణ్య. దీంతో ఈ పంచాయితీ ఒక్కసారిగా ఇంటర్‌నెట్ మొత్తం వ్యాపించింది.అయితే ఈ ఘటన అనంతరం తీవ్ర మనస్తాపానికి గురైన ఫోక్ సాంగ్స్ ఆర్టిస్ట్ మాధురి రాథోడ్ పోలీసులను ఆశ్రయించారు. తనపై అకారణంగా దాడి చేశారని ఆమె వేములవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈశ్వర్ సాయి భార్య శరణ్య తనను అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, ఎలాంటి కారణం లేకుండా తనపై చేయి చేసుకుందని పేర్కొన్నారు.

## నా అన్నయ్యే నా ఏకైక హీరో చిరంజీవి బర్త్‌డే సందర్భంగా పవన్ కళ్యాణ్ ఎమోషనల్ పోస్ట్ వైరల్



తెలుగు చిత్రసీమకు మెగాస్టార్‌గా కోట్లాది అభిమానుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రత్యేక రోజున జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన అన్నయ్య చిరంజీవితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ హృదయాన్ని హత్తుకునే ఎమోషనల్ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. చిన్ననాటి నుంచి చిరంజీవి తనకు కేవలం అన్నయ్య మాత్రమే కాదని, ఎప్పటికీ తన హీరోనే అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. చిరంజీవి కళాశాల చదువుల కోసం నర్సాపూర్ వెళ్లిన రోజులను గుర్తు చేసుకుంటూ, వేసవి సెలవుల్లో ఆయన ఇంటికి రావడం తమ కుటుంబానికి పండగలా ఉండేదని తెలిపారు. తిరిగి చదువుల కోసం వెళ్లిపోయినప్పుడు ఇంట్లో ఒక వెలితి కనిపించేదని, ఆయన తిరిగి వచ్చే వంకు ఆ ఆనందం ఉండేది కాదని భావోద్వే గంగా రాశారుతన పాఠశాల రోజుల నుంచే అన్నయ్యపై తనకు ఎంతో గర్వం ఉండేదని పవన్ తెలిపారు. చిరంజీవి ఇంకా హీరో కాకముందే తన దృష్టిలో ఆయన హీరో అని చెప్పారు. పొడవాటి జుట్టు, బెల్‌బాటమ్ ప్యాంట్, కళ్లద్దాలు ధరించి తమ తండ్రి బుల్లెట్ బైక్ నడుపుతూ కనిపించే చిరంజీవిని చూసిన క్షణాలు ఇప్పటికీ మర్చిపోలేనివని పేర్కొన్నారు. చిరంజీవి తన కెరీర్ తొలినాళ్లలో సింగపూర్ పర్యటనకు వెళ్లి వచ్చిన సందర్భంగా తమ కోసం తెచ్చిన బహుమతులను కూడా పవన్ గుర్తు చేసుకున్నారు. పెద్ద నీలిరంగు బ్యాగ్‌లో తన కోసం తీసుకొచ్చిన చిన్న లెగో హెలికాప్టర్, రిమోట్ కార్లు, రేసింగ్ ట్రాక్, కామిక్స్, మ్యూజిక్ టేపులు, టేప్ రికార్డర్, పెర్ఫ్యూమ్‌లు చెప్పారు.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.